



శ్రీ గణేశాయ నమః – ఓం నమఃశివాయ

**శ్రీ దేవ్యువాచ - శ్రీ దేవి మాత చెప్పింది**

**ఓం శ్రావం శ్రావం మహాదేవ మహిమానమత్తుమమ్**
**పుణ్యం హ్యనంత నాగస్య సూర్యక్షేత్రస్య తథా**
**అధునా శ్రోతుమిచ్ఛామి యాత్రా మమరనాథగామ్**
**రసలింజ్గస్య మహాత్మ్యం శ్రుత్వాముచ్చేన్మహదఘాత్ ।**
**యాత్రా మ కృత్వా దేవేశ యోలింగం పశ్యతి ప్రభో**
**సకాం గతిం ప్రయాతీహ వదశీఘ్రుందయానిధే ।**

ఓ మహాదేవా! సూర్యక్షేత్రం – అనంతనాగ్ యొక్క పుణ్యప్రదమైన అత్యుత్తమమైన మహిమను విన్నాక యిపుడు అమర్‌నాధ్ యాత్ర గురించి విందామనుకుంటున్నాను. రసలింగ మహత్మ్యం వింటే మహాపాపాల నుండి కూడా ముక్తి పొందవచ్చు, హే దేవేశ! హే ప్రభో! యాత్ర చేయకుండానే లింగాన్ని చూసేవారు ఏ గతిని పొందుతారు? హేదయానిధే! నీవు ఈ విషయం నాకు త్వరగా చెప్పు

**శ్రీ భైరవ ఉవాచ - శ్రీ భైరవులు చెప్పారు**

**యాత్రా మకృత్వా దేవేశి లింగం పశ్యతి యోనరః ।**
**స యాతి నరకం ఘోరం తీర్థద్రోహి భవేన్నరః ॥**

హే దేవి! యాత్ర చేయకుండా ఏ మనుష్యుడైతే లింగాన్ని చూస్తాడో, అతను ఘోర నరకాన్ని పొందుతాడు మరియు అతడు తీర్థద్రోహి అని పిలువబడతాడు.

**శ్రుణు దేవి ప్రవక్ష్యామి యాత్రా మమరనాథగామ్ ।**
**యాం శ్రుత్వాపి నరః పుణ్యమాప్నుయాతీర్థజం ప్రియే ॥**

హే దేవి! విను అమర్‌నాధ్ వెళ్ళే యాత్ర గురించి వివరిస్తాను. ఇది విన్న మనుష్యులు తీర్థం వల్ల వచ్చే పుణ్యం సంపాదిస్తారు.

**ఆథౌ షోడశక్షేత్రేతు శివపారం తతఃపరమ్ ।**
**తత్వోఽపస్పృశ్య పుణ్యే గంగాంభసి ప్రియే ॥**
**ఆది షోడశ క్షేత్రంలో శివకథ హేప్రియే ।**
**పుణ్య ప్రదమైన గంగా జలంతో ఆచమనం చేయి**
**పద్మపురే సిద్ధక్షేత్రే స్నాత్వా యాయాదతః పరమ్**
**తతో .... సిద్ధ క్షేత్రకే**

దీని తర్వాత సిద్ధ క్షేత్రమైన పద్మపురంలో స్నానం చేసి ముందుకు వెళ్ళండి. తదనంతరం.

**తత్రో పస్పృశ్య చ జలం మహానాగస్య సుందరి ।**
**హరిద్రాఖ్యం గణపతిం నుత్వా స్నాత్వావ్రజేత్తతః ॥**

హే సుందరి! అక్కడ మహానాగ జలంతో ఆచమనం చేసి, హరిద్రా గణపతికి నమస్కరించి, మరల స్నానం చేసి రండి

**బలిహారే మహాక్షేత్రే స్నాత్వా ప్రాయాదతఃపరమ్ ।**
**వాగాశ్రమే హస్తి కర్ణే నత్వోపస్పృశ్య చవ్రజేత్ ॥**

బలిహార మహాక్షేత్రంలో స్నానం చేసి ముందుకు వెళ్ళండి తర్వాత వాగాశ్రమంలో నమస్కరించి, హస్తికర్ణలో ఆచమనం చేసి వెళ్ళండి.

**చక్రేశే చ తతః స్నానాయాత్తతో దేవకతీర్థకే ।**
**స్నాత్వాపునః హరి చంద్రతీర్థే యాయాత్తతః ప్రియే ॥**

దీని తర్వాత చక్రేశంలో స్నానం చేసి తర్వాత దేవక తీర్థంలో స్నానం చేయండి. తర్వాత హరిచంద్ర తీర్థం వెళ్ళండి.

**స్థలవారే తతః స్నాత్వామృతతీర్థే మహేశ్వరి ।**
**తతో గచ్ఛేత్ సూర్యస్య గుహవాటం మహేశ్వరి ॥**

హే మహేశ్వరి! స్థలవాటీలో స్నానం చేశాక అమృత తీర్థంలో స్నానం చేయండి, సూర్యుని గుహవాట్‌కు వెళ్ళండి.

**తత్ర లంబోదరీస్నానం కుర్యాదేవమతంద్రితః ।**
**తతః సూర్యాశ్రమం గత్వా సూర్యగంగా జలేశుభే ।**
**స్నాత్వా దత్వా చ విధివన్ముచ్యతే బ్రహ్మహత్యయా ॥**

అతీంద్రియులై అక్కడ లంబోదరి స్నానం చేయండి. తర్వాత సూర్యాశ్రమం వెళ్ళి, శుభ సూర్య గంగాజలంలో స్నానం చేసి, విధిపూర్వకంగా దానం చేస్తే బ్రహ్మ హత్య నుండి ముక్తులవుతారు.

**తతః స కరమాసాద్య స్నాత్వాశ్వతరనాగ్ కే ।**
**సంపూజ్య గణపం యాయాద్ బుద్ధోరసి మహేశ్వరి ॥**

తర్వాత కరమును పొంది, దాని పాదమూలంలో స్నానం చేసి, హే మహేశ్వరి! గణపతి పూజ చేసి బుద్ధోరసానికి వెళ్ళండి.

**హయశీర్షాశ్రమే పుణ్యే స్నాత్వాశ్వతరనాగ్‌కే ।**
**బుద్ధోరసి పునర్గంగామవగాహ్య సురేశ్వరి ॥**
**గచ్ఛేత్ సరల్‌కే గ్రామే తత్ర స్నాత్వా పునఃప్రియే ॥**

హే సురేశ్వరి! పుణ్యప్రదం అయిన హయశీర్షాశ్రమంలో అశ్వతర నాగకంలోపల స్నానం చేసి, మళ్ళీ బుద్ధోరసంలో గంగ లోపల స్నానం చేసి, హే ప్రియే! అక్కడ మళ్ళీ స్నానం చేసి సరలక్ గ్రామం వెళ్ళండి.

**తత్ర ఖిల్యాయనే ఘణ్యే ప్రణమ్య విధివద్ధరిమ్ ।**
**నారాయణం మహాపుణ్యం తీర్థ తత్ర పురాతనమ్ ।**
**మహాగ్రామే మామలకే గణేశం సమపాశ్రయేత్ ।**
**దృ ష్ట్వా మామేశ్వరం లింగం స్నాత్యామామేశవారిణా ।**
**స్నానాయాద్ భృగుపతేః క్షేత్రే నీలగంగాజలే తథా ।**

అక్కడ మహా పుణ్యప్రదమైన పురాతన తీర్థం మరియు మామలక మహాగ్రామంలో గణేశుని పూజించాలి తర్వాత మామేశ్వర లింగ దర్శనం చేసి, మామేశ జలంతో స్నానం చేసి, భృగు పతిక్షేత్రం లోపల నీల గంగ జలంతో స్నానం చేయాలి.

**స్థాణ్వాశ్రమే నదీంపుణ్యాం కోటి జన్మ అఘనాశనీమ్ ।**
**తత్ర పంచ తరం గిణ్యాం జలంత దవగాహ్యవై ॥**
**ఆరుహ్య పర్వతం దేవి గర్భా గారస్యమధ్యతః**
**అవరు హ్యామరావత్యాం స్నానం భస్మాంగ లేపనమ్ ।**
**విభూతిసిత దేహశ్చ నృత్య మానో దిగంబరః**
**అవరూహే తృర్వత గుహాం మహాపాతిక నాశినీమ్ ।**

కోటి జన్మల పాపాల్ని పోగొట్టే పుణ్యప్రదమైన నది స్థాణం – ఆశ్రమంలో ఉంది. అందులో స్నానం చేసి అక్కడ పంచతరంగిణిలో ఆ జలాన్ని కలిపి, హేదేవి, పర్వతం ఎక్కి, గర్భగృహం ద్వారా అమరావతిలో స్నానం చేసి, అంగాలకు భస్మ లేపనం చేయాలి. తర్వాత ఆ తెల్లని శరీరంతో నృత్యం చేసుకుంటూ, దిశలనే వస్త్రాలుగా చేసుకుని, మహాపాపాలు నష్టపోయే విధంగా పర్వత గుహలోకి వెళ్ళాలి.

**ప్రణమ్య విధివత్ భక్త్యా స్వధాలింగం సనాతనమ్ ।**
**నరో న లిప్యతే పాపైః కోటి జన్మ సముద్భవైః ॥**

విధిపూర్వకంగా, భక్తితో సనాతన స్వధాలింగానికి ప్రణామం చేసిన మాత్రాన మనుష్యులకు కోట్ల జన్మల పాపాల నుండి ముక్తిని పొందలేదు.

**దర్శనా స్పర్శనా చ్చాపి పూజనా చ్చాపి వందనాత్ ।**
**అమరేశస్య లింగస్య ముచ్చతే సర్వకిల్విషైః ॥**

అమరేశ లింగాన్ని దర్శించి, స్పర్శించి, పూజించి, వందనం చేస్తేనే మనుష్యునికి పాపాల నుండి ముక్తి లభిస్తుంది.

**షట్ స్నానాని వితస్తాయాంప్రోక్తాని జగదంబికే ।**
**సప్త దశస్థల స్థానిస్నానా న్యన్యాని సుందరి ॥**

హే జగదంబికే! వితస్తలో 6 రకాల స్నానాలు మరియు 7 రకాల స్నానాల గురించి చెప్పండి ఉంది.

**త్రయో వింశాభిధా యాత్రా స్మృతా హ్యమరనాథగా ।**

**ఏవం కృత్వా నరో యాత్రాం పశ్యేలింగ రసాత్మకమ్**

**స యాతి శివసాయుజ్యం యత్ర నాస్తి కృతాకృతమ్**

ఈ విధంగా అమర్‌నాథ్‌కి వెళ్ళే పదమూడు రకాల యాత్ర చెప్పబడి ఉంది. ఈ విధంగా యాత్ర చేసిన మనుష్యుడు రసలింగాన్ని దర్శిస్తే, అతడు శివసాయుజ్యాన్ని పొందుతాడు, అక్కడ కృతాలు – అకృతాలు ఉండవు.

**ఇతి శ్రీ దక్షిణ పార్శ్వే ఉపతీర్ధ సంగ్రహే అమరనాథ యాత్ర వర్ణనం నామ ప్రథమ పటలః ।**

### ఓం శ్రీ భైరవి ఉవాచ - శ్రీ భైరవి చెప్పిందిలా

**సరల గ్రామమహాత్మ్యం శ్రుత్వా ప్రీతాస్మి సుందర ।**
**ఇదానీం శ్రోతుమిచ్ఛామి తీర్థఖిల్యాయనం మహత్ ॥**

హే సుందర్! సరళ గ్రామం యొక్క మహాత్మ్యం విన్న నాకు చాలా ప్రసన్నంగా ఉంది. ఇపుడు నేను ఖిల్యాయన మహాతీర్థం గురించి వినాలనుకుంటున్నాను.

**గ్రామే ఖిల్యా యనే పుణ్యే తీర్థం నారాయణాభిధమ్ ।**
**యద్భూద భగవస్సర్వే తన్మే త్వం కృప యావద ॥**

పుణ్య ప్రదమనే గ్రామంలో ఖిల్యామన తీర్థం ఉంది. హే భగవాన్, సరళ్ నారాయణ అనే నామంతో ప్రసిద్ధమైన ఆ తీర్థం గురించి నాకు వివరించవలసింది.

### శ్రీ భైరవ ఉవాచ - శ్రీ భైరవుడు చెప్పారు

**శ్రుణు వక్ష్యే మహాదేవి తీర్థం ఖిల్యాయనం పరమ్ ।**
**యచ్ఛ్రుత్వా ముచ్యతే జంతుర్మహాపాతక సంచయాత్ ॥**

ఓ మహాదేవి! వినండి. నేను ఖిల్యాయన పరమ తీర్థ మహాత్మ్యం వివరిస్తాను. దీనిని వినడం వలన మనుష్యుడు మహాపాపాల సమూహం నుండి విముక్తి పొందుతాడు.

**పురా మహర్షయః సిద్ధా వాల ఖిల్వా భిధాః శివే ।**
**చేరుస్తపో దుశ్చరంతే నియమేనోర్ధ్వరేతసః ॥**

హే శివే! పూర్వ యుగంలో వాలఖిల్యుడనే మహర్షి/సిద్ధులు ఘోర తపమాచరించారు.

**నిరాహార యతాత్మనః పాదాంగుష్ఠాగ్రసంస్థితాః ।**
**సమా విలీనా హ్యం భవన్ సహస్రం పరివత్సరాన్ ॥**

నిరాహారులై, యత్మాత్ములై, కాలి బొటనవ్రేళ్ళ పై నిలబడి తపమాచరించారు.

**విష్ణు ధ్యాన పురాసక్తాః శాంతాత్మానో మహౌజసః ।**
**చిరేణ భగవాన్ విష్ణుః దర్శనమీయి వాన్ప్రభుః ॥**

శాంత ఆత్మ స్వభావం కల, మహా తేజస్సులైన వారు విష్ణు మూర్తి ధ్యానంలో ఉండిపోయారు.

**సమాధి ముక్తా దృష్ట్వాతం, భగవంతం సనాతనమ్ ।**
**ఉత్థా యో త్థాయ సహసాప్రణమ్య దండవత్సితథా ॥**

సమాధి స్థలి నుండి బైలకు వచ్చాక వారు సనాతన భగవాన్ దర్శనం కలిగి దండ ప్రణామాలు ఆచరించారు.

**నీల జీమూత సంకాశం ప్రఫుల్ల జలజేక్షణమ్ ।**
**శంఖ చక్ర గదా పద్మ పాణిం పాపహారం హరిమ్ ॥**

గరుడస్థం... విష్ణు గిరా... నీలయేషుంలా, వికసించిన కమలాల వంటి నేత్రాలతో, హస్తంలో శంఖ, చక్ర, గదా, పద్మాలు ధరించి గరుత్మంతుని పై విచేసిన భగవాన్.

**ఋషయః ఊచః - ఋషులు చెప్పారు ।**

**మహావిష్ణుం ప్రభవిష్ణుం పురాణం...**

**గరోయాంసం - వసిష్ఠం ప్రపద్యే - శిష్టమ్**

**వేదాత్మకం వేదవేద్యం పురాణం వరం వరేణ్యం వరదం త్వాంశరణ్యమ్**

**హిరణ్య గర్భమాది దేవాధి దేవం హిరణ్య బాహుం శరణం త్వాం ప్రపద్యే ॥**

**వేదాత్మక! వేద వేద్య, పురాణ వరవరేణ్య**

వరద! మేము నీ శరణు పొందగోరుచున్నాము. హిరణ్యగర్భ, ఆదిదేవాధి దేవ, హిరణ్య బాహు, మేము నీ శరణాగతిలో ఉన్నాము.

**త్రిలోకనాథం లోకద్వారం విశ్వరూప**

**పురాణ లోకాత్మకం త్వాం శరణం ప్రపద్యే**

**పార్ధ రూపం క్షణం బాలం తరుణం వైక్షణం త్వామ్ ॥**

త్రిలోకనాధ, లోకపాలేశ, ఈశ, లోకాధార, లోకవంద్య, మహేశ, లోకద్వార, విశ్వరూప, పురాణ, లోకాత్మక, మేము నీ శరణు కోరుతున్నాము.

**.... పార్ధరూప, క్షణంలో బాల, క్షణంలో తరుణ**

**క్షణంలో పురుష రూపం, క్షణంలో మహానరరూపం**

హే దివ్య స్వరూపా! నేను శరణు పొందుతున్నాను.

**ప్రసార్య జాలం రాగదోషాది తంత్రం దృష్టం మనఃపక్షిణం ప్రాణ మధ్యే ।**

**దశగ్రాహం పరిగృహాతిసత్యం మహాపదం శరణం ప్రపద్యే ॥**

రాగదోషాది తంత్ర స్వరూపాన్ని వ్యాప్తి చేసి, ప్రాణాల మధ్య మనస్సంబంధిత పక్షిని ఎవరైతే చూశారో, దశగ్రహ పరిగ్రహాతిసత్య మహాపదా! నేను నీ శరణు కోరుతాన్నాను.

**అనాద్యనంతం సవితారమ జేశం పురాతనం నవనవే జాయమానమ్ ।**

**వేదాంత వేద్యం సాంఖ్య యోగేన యోగ్యం భూమో**

**భూయః శరణం త్వాం ప్రద్యే ॥**

అనాది, అనంత, సవిత, అజేశ, పురాతన, కొత్త-కొత్తగా పుడుతూ, వేదాంతవేద్య, సాంఖ్య యోగం ద్వారా యోగ్యం మేము మళ్ళీ -మళ్ళీ నీ శరణు కోరుతున్నాం.

**శ్రీ భైరవ ఉవాచ - శ్రీ భైరవుడు చెప్పారు**

**ఇతి స్తుత్వా మహేశానం మహావిష్ణు మహేశ్వరం ।**

**ప్రణమ్య పతితా భూమౌ పునరుత్థాపితాఃప్రియే ॥**

హే ప్రియే! ఈ విధంగా మహేశ్యా, మహావిష్ణు, మహేశ్వర్ యొక్క స్తుతి చేసి, ప్రణామం చేసి, నేలపై పడి మరల లేచి నిలబడని వారిని చూచి.

**ఉవాచ తాంస్తదా విష్ణుమేష గంభీరయా గిరా! ।**
**ఉపాసనేన తుష్టోస్మి వారయధ్వం వరంపునః**
**దదామి దుర్లభం విప్రా దేవాసుర సుదుర్లభమ్ ॥**

నేను మీ ఉపాసనతో/పూజలతో ప్రసన్నం అయ్యాను. వరం కోరుకోండి! బ్రాహ్మణోత్తములారా! దేవాసురలకు దుర్లభమైన వరం నేను మీకిస్తాను.

**శ్రుత్వా తు వచనం తస్య విష్ణోరమితతేజసః ।**
**ప్రత్యూచుస్తం మహాదేవం బాల ఖిల్యా మహర్షయః ॥**

అమితమైన ప్రకాశం కల తేజోమూర్తి విష్ణువును చూచి, వాలఖిల్యాదులు యిట్లు అన్నారు.

**నాత్పరః - కోఽన్యో వరః శ్రేష్ఠోమహేశ్వర!**
**తథాపివరదా - మన్తీర్థముత్తమం**

హే మహేశ్వర - మిమ్మల్ని మించి శ్రేష్ఠులు ఎవరున్నారు?

**యత్ర వాసాన్యహావిష్ణోః సిద్ధిం ప్రాప్నోత్యనుత్తమామ్**
**శ్రుత్వా తేషాం వచస్సామ్య మానందాశ్రుపరిప్లుతః**
**దృష్టిం పదోః సమాధాయ గంగాంసముద చాలయత్.**

ఎక్కడ ఉంటే మహావిష్ణు యొక్క ఉత్తమమైన సిద్ధిని పొందుతారో అక్కడ పరాత్పరుని సౌవ్య వచనాలు విని ఆనందాశ్రువులతో విష్ణు చరణాలలో ఉన్న గంగను ప్రేరేపించారు.

**పావనం చాశ్రమం తేషాం మునీనాం భావితాత్మనామ్ ।**
**స్వయం తస్థౌ చ తత్రైవ గ్రామే ఖిల్యాభిధే ॥**

భావితాత్మ ఆ మునుల యొక్క పవిత్రాశమం. అక్కడే ఖిల్యా అనే గ్రామంలో అతనుండిపోయారు.

**ఆభూతసం ప్లవం తావదిదం పరమపావనం**
**బాల ఖిల్యాభిదం తీర్థం భవిష్యతి నసంశయః**

అప్పటి నుండి అక్కడ పరమ పవిత్ర ప్లవం ఏర్పడింది. ఈ తీర్థం పేరు వాలఖిల్య తీర్థం, యిందులో ఏం సందేహం లేదు.

**ఇత్యుక్త్వా తాంస్తదా విష్ణు భగ్రోంతర్ధానముచ్యత**
**బాల ఖిల్య యత్ర చేరుస్తపః పరమకారణమ్**

ఈ విధంగా వారికి చెప్పిన అనంతరం, విష్ణువు అంతరాధనం అయినారు. వాలఖిల్యులు అక్కడే మరల పరమ పవిత్ర తపస్సు నారంభించారు.

**తతస్త ప్రథితో గ్రామో బాలఖిల్యాయతః పరః ।**
**నారాయణ పదోద్భూతం క్షేత్రం యద్భవత్కిల ॥**

ఆ తర్వాత ఆ గ్రామం వాలఖిల్య గ్రామంగా ప్రసిద్ధి పొందింది. ఆ క్షేత్రం పరమాత్ముని పవిత్ర పాదాల నుండి ఉద్భవించింది.

**తతశ్చ ప్రథితం క్షేత్రం తీర్ధనారాయనాభిధమ్**

ఆ తర్వాత ఆ క్షేత్రం నారాయణ తీర్ధంగా ప్రసిద్ధి పొందింది.

**మహాపాతక యుక్తో వాయుక్తో హ్యుపపాతకైః ।**

**సద్యః ప్రముచ్యతే స్నాత్వా క్షేత్రే నారాయణా భిధే ॥**

మహాపాపాలు, ఉపపాపాలు చేసిన మనుష్యుడు ఈ నారాయణ క్షేత్రంలో స్నానం చేసిన వెంటనే ఆ మహా ఘోరపాపాల నుండి ముక్తి పొందుతాడు.

**నారాయణాభిధే క్షేత్రే స్నాతవ్యమ విశంగయా ।**

**ఘోరాత్కలి యుగాద్దేవి భీరుణ పురుషేణహి ॥**

దేవి, భీరులైన పురుషులకు నిశ్శంకగానాయ క్షేత్రంలో స్నానం చేయాలి. ఆ స్నానం వలన ఘోర కలియుగం నుండి ముక్తి పొందుతాము.

**ఆజన్మ యది దేవేశి పీయతే మదిరాంముదా ।**

**మాసమాత్రం జలం తత్ర పీత్వాము చ్యేదసంశయం ॥**

హే దేవేశి! జన్మంతా మది/మద్యం తాగిన వ్యక్తి, ఒక్క నెల అక్కడి జలం త్రాగితే, నిస్సందేహంగా ఆ పాపం నుండి ముక్తి పొందుతారు.

**అభక్ష్య భక్షణాద్దేవి అపేయస్య చ పానతః ।**

**ఖిల్వాయనే ప్రముచ్యేత జలపానాన్నసంశయః ॥**

హే దేవి! తినకూడని పదార్థం తినడం వలన, త్రాగకూడని నీరు త్రాగడం వలన కూడా, ఆ పాపం నుండి విముక్తుడవడానికి ఖిల్వా మన జలం త్రాగాలి.

**నారీ వాపురుషో వాపి గ్రామేఖిల్వాయనేపరే ।**

**స్నాత్వా పీత్వా చ విధివన్ముచ్యతే వర్షతః ప్రియే ॥**

స్త్రీ అయినా, పురుషుడు అయినా, ఎటువంటి పాపం చేసినా, ఖిల్వాయన క్షేత్రంలో స్నానం చేసి (విధిపూర్వకంగా) ఆ జలం త్రాగడం వలన వాటన్నింటి నుండి ముక్తుడు అవుతాడు.

**మాతృష్వస్ర పితృశ్వం భ్రాత్రు జాయాభికాముకః**

**భ్రూణాహ బ్రహ్మహ ఏవం వ్యభిచారీ తథైవచ ।**

**వృష లీపతిశ్వపాకేశ, శ్చాపి సుందరి**

**స్నాత్వా పీత్వాచ విధివత్ప్రియేన్ముభ్యయతే వర్షతః ప్రియే ॥**

**రజస్వలాభిగామీ న పూతికా కాముక్తోఽపిచ**

**గోఘాతకః పితృహానమాతృహాసుర సుందరి గరదోహ్యగ్నిశ్చ**

రజస్వలాభగామి, పూతిక మరియు కాముకి, గోవధ చేసిన వాడు మాత/పిత హంతకుడు, హేసుర సుందరి! ప్రియే గరద, అగ్నిద, శస్త్రపాణి, స్త్రీ, శిశు, హంతకుడు ఒక ఏడాది ఈ క్షేత్రంలో విధిపూర్వకంగా స్నానం చేస్తే వాటి నుండి విముక్తుడు అవుతాడు.

**పుణ్యే ఖిల్యాయనే గ్రామే క్షేత్రే విష్ణోరనుత్తమే ।**
**స్నాత్వా జన్మభవేః పాపైర్ముచ్చేద్దేవి నశంశయః ॥**

విష్ణువు యొక్క అత్యూత్తమ, పుణ్యప్రదఖిల్యాయన గ్రామంలో స్నానం చేస్తే దేవి! జన్మ జన్మాంతర పాపాలు పోతాయనడంలో ఎటువంటి సందేహం లేదు.

**ప్రాయశ్చిత్త విహీనోపి యః కశ్చిన్మ్రియతేశివే ।**
**పుణ్యే ఖిల్యాయనే గ్రామే విష్ణోః క్షేత్రే పరేశివే ॥**

హే శివే! ఖిల్యాయన గ్రామంలో ప్రాయశ్చిత్త విహీనుడు ఎవరైనా మరణిస్తే

**యాతి విష్ణోరి పరం స్థానం యత్ర గత్వానశోచతే ।**

అతను విష్ణువు యొక్క పరమ పవిత్ర సాధనం పొందుతాడు. అక్కడ అతనికి ఎటువంటి శోకం ఉండదు.

**ఖిల్యాయన సమంతీర్థం నభూతం న భవిష్యతి ।**
**నరోముక్తి మవాప్నోతి స్నానదాన జపార్చనైః ॥**

ఖిల్యాయన తీర్థానికి సమానమైన తీర్థం లేదు, అత్యుత్తమ పుణ్యప్రదమైన వాలఖిల్య/ఖిల్యాయ క్షేత్రంలో స్నానం, దానం, జపం, అర్చనలకు సాటి రాగల పుణ్య ఫలం ఎక్కడా లేదు. అలా చేసిన మనుష్యుడు ముక్తిని పొందుతాడు.

**ఇతి ఖేలనకే గ్రామే క్షేత్రే నారాయణాభిదమ్ ।**
**శ్రుత్వా పఠిత్వా ముచ్యేత మహాపాతక కోటిభిః ॥**

ఖిల్యాయన గ్రామం నారాయణ క్షేత్రం. ఇది పాపాలు నాశనం చేసే రహస్య (గుహ్యపటలం) మ్యాం. దీన్ని చదివిన వారు, విన్నవారు కోట్లాది మహా పాపాల నుండి విముక్తులవుతారు.

**శ్రీ దేవ్యువాచ - శ్రీ దేవి చెప్పారు**

**అధునా శ్రోతుమిచ్ఛామి పుణ్యే మామలకే శుభే ।**
**క్షేత్రం మామలకం నామ మహాపాతక నాశనమ్ ॥**

ఇపుడు నేను మహాపాపాలను ధ్వంసం చేసి, నాశనం చేసే పుణ్యప్రదమైన, శుభకరమైన “మామలక క్షేత్రం” గురించి వినాలని ఆశిస్తున్నాను.

**కథం మామలకే నామ మహాగణపతేః ఫలమ్ ।**
**యది హ్యహమను గ్రాహ్యా ప్రియా తేఽస్మి తదావద ॥**

మామలక క్షేత్రంలో మహాగణపతికి ఏం ఫలం ఉన్నది? మీకు నా పట్ల అనుగ్రహం ఉంటే, నేను మీకంత ప్రియమైన దాన్నయితే, ఈ విషయం నాకు చెప్పండి.

**భైరవ ఉవాచ - శ్రీ భైరవులు చెప్పారు**

**శ్రుణు దేవి ప్రవక్ష్యామి స్థానం మామలకంశుభం ।**
**యస్య దర్శన మాత్రేణ నశ్యంతే విఘ్నరాశయః ॥**

హే దేవి! వినండి, నేను మీకు శుభకరమైన మామలకం గురించి చెబుతాను, మామలకం దర్శనం చేసినంత మాత్రాన, విఘ్నాల సమూహం నష్టమైపోతుంది.

**పురాభక్తస్య కస్య చిన్మామ్నా స్యోఽభూదజాపహః ।**
**క్రీతోహం తపసాతేన తదర్థం చకృతంమయా ॥**

పూర్వకాలంలో మామలక స్థానం ఒక భక్తుడి పేరుతో ప్రఖ్యాతమైంది. ఆ తర్వాత తపస్సు చేసి నన్ను కొనేశారు, అందువల్ల వరాలు పొందారు.

**స్థానం స్థల వాటికాయాం సర్వవిఘ్న నివారణమ్ ।**
**స్థల వాటాత్పురా దేవి ప్రాచలత్స మహేశ్వరః ॥**

అన్ని స్థలాలలోకి విఘ్నాలు తొలగించే ప్రఖ్యాత స్థలం ఈ మామలకం. హేదేవి! పూర్వకాలంలో ఈ స్థలం మహాదేవుని స్థలమై ఉండింది.

**సంస్థాప్య గణపం దేవం ద్వారస్థం కక్షాద్వయే శివే ।**
**గతః ఖేలనకాదూర్ధ్వం దండకస్య మునేర్వనమ్ ॥**

హే శివే! రెండు తలుపులు ఉన్న ద్వారం వద్ద నిలబడి ఉన్న గణపతిని అక్కడే స్థాపించి, (నిలబెట్టి ఉంచి) దండకముని వనానికి వెళ్ళారు.

**తత్ర క్షణం చ విశ్రమ్య దేవాస్తత్రాగమన్ముదా ।**
**దృష్ట్వా దేవాన్స మాయాతాన్ మామేతి ప్రావదన్ముహుః**
**మా మాగచ్ఛత దేవాస్తు ప్రాకోశ్చ ముహుర్ముహుః ॥**

అక్కడ క్షణం సేపు విశ్రాంతి పొందారో లేదో, దేవతలందరు ప్రసన్నమైన దృక్కులతో అక్కడకు విచ్చేశారు. దేవతలు రావడం చూసి, గణపతి – “వద్దు–వద్దు” అని చెప్పారు.

(హే) ఓ దేవతలారా! రావద్దు, మీరిక్కడకు రావద్దు – ఈ విధంగా ఈశానుడు కోపంగా చెప్పారు.

**దృష్ట్వా క్రోశాంతమీశానం దేవో గణపతి స్త్వరన్ ।**

**స్వయంభూః సంభ్రయయుతః పాతాళాదుత్థితః ॥**

ఈశానుడు క్రోధంతో అరవడం చూసిన స్వయంభూ గణపతి త్వర–త్వరగా వ్యాకులత చెందారు.

**మామేతి ప్రావదన్దేవా ప్రగృహ్యాపరశుంస్వయమ్ ।**

ఆయన స్వయంగా పరుశువుని తీసుకుని పాతాళం నుండి లేచారు, లేచి యిలా చెప్పారు.

**మా మైవం ప్రవదత్యేవ మహాగణపతిస్తదా ।**

**సర్వే దేవాస్తు తచ్ఛబ్దే భూవల్లీనా హ్యాసంశయమ్ ॥**

వద్దు, అలా వద్దు అని చెప్పడం వలన “వద్దు–వద్దు” అనే పదాన్ని మళ్ళీ–మళ్ళీ మహాగణపతి చెబుతూనే ఉంటారు – అపుడు దేవతలందరు ఆపదలో లీనమై పోతారు.

**యతః ప్రలీనా దేవౌఘా ఈశ్వరే సచ్చిదాత్మని ।**

**తతః స ప్రథితో గ్రామో మామలాఖ్యో జగత్త్రయే ॥**

ఎందుకంటే దేవతలందరు సచ్చిదాత్మ స్వరూపుడైన ఈశ్వరునిలో లీనమై పోయారు. అందువల్ల ఆ గ్రామం మూడు లోకాలలోను “మామలకం”గా ప్రసిద్ధి చెందుతుంది.

**మా మాగచ్ఛత దేవౌఘా భయాల్లీనాః పరేశివే ।**

**తతః స ప్రోక్తో దేవేశి గ్రామో మామల సంజ్ఞకః ॥**

పరమశివునిలోనే భయం వలన లీనమై పోయిన ఓ దేవతలారా! వెళ్ళకండి.. వెళ్ళకండి. ఓ దేవీ! ఇందువల్లనే ఆ గ్రామం “మామలకం” అనే నామంతో ప్రసిద్ధమైంది.

**దృష్ట్వా గణపతి త్రస్థాః పాతాళాదుత్థితంప్రియే ।**

**తదా ప్రోవాచతం దేవం గణేశం వైశివః స్వయమ్ ॥**

హే ప్రియే! పాతాళం నుండి లేచి విచ్చేసిన గణపతిని చూసి దేవతలందరు భయపడ్డారు. అపుడు ఆ గణేశుని చూసి, శివుడు స్వయంగా యిలా చెప్పారు.

**యస్మాన్ మామేతి శబ్దంత్వం కృత్వాచోద చలః స్వయమ్ ।**

**తస్మాదత్ర చిరం తిష్ఠ విఘ్నసంఘాన్ ప్రభాశయః ॥**

‘వద్దు–వద్దు’, ‘మా–మా’ అనే పదం ఉపయోగించి నువ్వు స్వయంగా విచ్చేశావు. కాబట్టి నువ్వు యిక్కడే చిరకాలం ఉండు. ఆ విధంగా ఉంటూ, ఇక్కడు వచ్చే భక్తులకు కలిగే విఘ్నాలు తొలగించు.

**యః కశ్చిన్మానవో లోకే హ్యత్ర త్వాంపూజయిష్యతి ।**

**సర్వాన్ విఘ్నాన్ వినిర్జిత్య సిద్ధిం సమధిగచ్ఛతి ॥**

ప్రపంచంలో ఏ మనుష్యుడైనా సరే, యిక్కడకు వచ్చి నీకు పూజ చేస్తాడో అతనికి సర్వత్ర కార్యసిద్ధి కలుగుతుంది – విఘ్నాలన్నీ తొలగిపోతాయి. ఆ మనుష్యునికి అన్నింటా విజయం లభిస్తుంది.

**సర్వాన్కామానవా ప్నోతి గణపతి ప్రసాదతః ।**

**వర్షే వర్షేతుయః కశ్చిన్మాధవే మాసేనిత్యశః ॥**

ప్రతి సంవత్సరం మాధవ మాసం (వైశాఖమాసం) శుక్ల పక్ష చతుర్దశి రోజున గణపతిని పూజిస్తారో, వారు గణపతి అనుగ్రహం వలన సర్వకార్యాలనుకూలత, కార్యసిద్ధిని పొందుతారు.

**వినాయక చతుర్థ్యాం వా పూజయేద్యోగణేశ్వరమ్ ।**

**మామేశ్వర సమీపే తూ హ్యనంతం ఫలపూప్నుయాత్ ॥**

వినాయక చతుర్థి నాడు ఎవరైతే గణపతిని పూజిస్తారో వారు మామేశ్వరుని వద్ద అనంత ఫలాన్ని పొందుతారు.

**త్వాం పూజయిత్వాయో దేవం మామేశ పూజయేన్నరః ।**

**స పుణ్య ఫలమాప్నోతి న పునః స్తన్యపోభవేత్ ॥**

నీ పూజ చేసిన వారు ఎవరైనా సరే, వారు మామేశ్వరుని పూజిస్తే వారికి పుణ్యఫలం లభిస్తుంది. వారు మళ్ళీ శిశువు రూపంలో స్తన్యం త్రాగరు - మళ్ళీ-మళ్ళీ వారికి జన్మరాదు. జన్మరాహిత్యమే వస్తుంది.

**ఇతి దత్వా వరం దేవో గణేశస్య స్వయం హరః ।**

**పుణ్యే వై దండకారణ్యే లీనో మామేశ్వరాఖ్యయా ॥**

ఈ విధంగా మహేశ్వరుడు గణపతికి స్వయంగా వరాలిచ్చి మహాదేవుడు, మామేశ్వరునితో పాటు కలిసి పుణ్యప్రదమైన దండకారణ్యంలో విలీనమైనారు.

**దృష్ట్వామామేశ్వరం లింగం పుణ్యే మామలకే నరః ।**

**పూజయిత్వా గణపతి మశ్వమేధమవాప్నుయాత్ ॥**

మనుష్యులు మామలక గ్రామంలో మామేశ్వర లింగాన్ని దర్శించి, గణపతిని విధిపూర్వకంగా అర్చన చేస్తే అశ్వమేధ యాగఫలాన్ని పొందుతారు.

**స్నాత్వా మామేశ్వరేకుండే దృష్ట్వా మామలకంవిభుమ్ ।**

**నరో నలిప్యతే పాపైః పద్మపత్రమివాంభసా ॥**

మామేశ్వర (కుండం/గుండం)లో స్నానం చేసి, మామలకవిభుని దర్శనం చేసే మానవులు కమలం ఆకుల వలె జలంలో కలిసి శూన్యమైపోరు.

**స్వయంభువం గణపతి మామలేశ్వర సన్నిధౌ ।**

**యః పూజయేత్పరం భక్త్యాజ్యోతిష్టో మమవాప్నుయాత్ ॥**

మామలేశ్వరం వద్ద స్వయంభూ గణపతిని పూజించి, సేవించిన నరులు, తేజోమయ పరంజ్యోతి పరమ ప్రకాశాన్ని పొందుతారు.

**వినాయకం చమామేశం దృష్ట్వా ప్రాప్నోతి పుష్కలమ్ ।**

**ఫలం చ సోమ యాగస్య నరో నియమ సంయుతః ॥**

వినాయకుడు మరియు మామేశ్వరులను విధిపూర్వకంగా, నియమనిష్ఠలతో అర్చనాదికాలు జరిపిన మానవులు సోమయాగం చేసిన ఫలాన్ని పుష్కలంగా పొందుతారు.

**ఇత్యం మామలకే గ్రామే మహాత్మ్యం గణపతస్యతే ।**
**కథితం కృపయా దేవి మహాపాతక నాశనమ్ ॥**

ఓ దేవి! నీపై అనుగ్రహంతో, మామలక గ్రామంలో మహాపాపాన్ని నాశనం చేసే గణపతి యొక్క మహాత్మ్యమును నీకు వివరించాను.

**ఇత్యేష పటలో గుహ్యోమయాతేద్య ప్రకాశితః ।**
**శ్రుత్వాపి పఠితశ్చాపి విఘ్న సంధా ప్రముచ్యతే ॥**

ఈ విధంగా రహస్యాతి రహస్యమైన గణపతి కథను ఈ రోజు నీకు వివరించాను, ఇది చదివినవారు, విన్నవారు కూడా విఘ్నాల సమూహం నుండి విముక్తిని పొందుతారనడంలో సందేహం లేదు.

**శ్రీ దేవ్యువాచ - శ్రీ దేవి ఇలా చెప్పారు**

**శ్రూత్వా మహాగణపతేః మహిమాన మనుత్తమమ్ ।**
**మామేశ్వరస్య చ తథా క్రీతాస్మి జగదేశ్వర ॥**

ఓ జగదీశ్వరా! మామేశ్వరుడు మరియు గణపతి యొక్క మహిమాన్వితమైన, పుజాస్పదమైన కథ విన్నాక నాకు సంతృప్తిగా ఉన్నది.

**ఇదానీం శ్రోతుమిచ్ఛామి నదీలంబోదరీ తథా ।**
**అనుగ్రాహ్యా ప్రియా తేస్మి తదామేకృపయావద ॥**

పరమేశ్వరా! నాపై దయ/అనుగ్రహం కలిగి ఉన్న నీకు మరొక్కసారి నా విన్నపం ఏమిటంటే, లంబోదరీ నది గురించి, నాపై కృప చూపించి, నాకు వివరించండి.

**ఏకదా సంస్థిస్యాపి కైలాసే పరమేశినః ।**
**ద్వారస్థో భూద్దేవదేవేశి స్వయంగణపతిస్తదా ॥**

ఓ దేవదేవీ! ఒకసారి కైలాసంలో మహాదేవుని ద్వారం వద్ద స్వయంగా గణపతి వచ్చి నిలబడ్డారు.

**గణేశం కథయామాస స్వయం సభగ వాన్హరః ।**
**మా కశ్చిన్దత్ర దేవోపి హ్యాగచ్ఛేదిత్యభాగత ॥**

ఆ మహాదేవ భగవానుడు స్వయంగా గణేశునికి చెప్పారు. అక్కడకు ఎవరూ రావద్దు.

**శ్రూత్వావాక్యం మహేశస్య మహాగణపతిస్తదా ।**
**నందినా సార్థం శాసనం పాలయన్ ప్రభో ॥**

మహాదేవుని వాక్యాలు విన్న మహాగణపతి, ప్రభువు ఆజ్ఞను నందితో సహా పాటిస్తూ

**దేవ్యా సహమహాదేవః క్రీడాలాప పరోభవత్ ।**
**తయోరేవ నివసతోః కైలాసే శుభమందిరే**
**ఏతస్మిన్నంతరే దేవి శక్రో దేవగణైః సహ ఏతస్మి**
**త్రిపురా – హ్యాజగామద్రష్టుం కామో మహేశ్వరమ్ ॥**

పార్వతీమాతతో మహాశివుండు క్రీడలో మునిగిపోయారు. శుభప్రదమైన కైలాస పర్వతంపై వీరిరువు మాత్రమే క్రీడలో ఉండిపోయారు. ఓ దేవీ! ఆ సమయంలో త్రిపురాసురం నుండి ఇంద్రాది దేవతలు మహాదేవుని దర్శనం కోసం వచ్చారు.

**స్వయం గణపతి స్తత్ర న్యషేధత్సురపంతదా ।**
**శక్రః క్రోధ సమావిష్టో వజ్రఘాతం సమాదధే ॥**

అపుడు స్వయంగా గణపతి ఇంద్రుని ఆపివేయగా, క్రోధంతో యింద్రుడు గణపతిపై వజ్రాయుధాన్ని ప్రయోగించారు.

**హుంకారేణ గణేశోపి బాహూ మస్తంభయద్దరేః ।**
**స్వవాహుం స్తంభితం దృష్ట్వా శక్రోగణపతిం తదా ॥**
**తుష్టావ వాగ్భిదండవత్రృణిపత్యసః ॥**

గణేశుడు కూడా యింద్రుని మహాక్రోధంతో, హుంకారంతో ఎదుర్కొన్నారు. గణపతి యింద్రుని బాహువుని స్తంభింపచేయగా, ఇంద్రుడు గణపతికి దండ ప్రణామాలు ఆచరించగా అనేక ముఖాలుగా గణపతిని ఇంద్రుడు స్తుతించారు.

**అప్రమేయగుణం నిత్యం గణేశం సురపూజితమ్ ।**
**పార్వతీ ప్రియపుత్రం చ ప్రణమస్యే గణేశ్వరమ్ ॥**

ఇంద్రుడు అపుడు, పార్వతి ప్రియ పుత్రుడు అప్రమేయ గుణసంపద కలిగి, నిత్య దేవతారాధ్యులైన గణపతి ప్రణామం చేశారు.

**దేవానామాది కర్తారమాది మధ్యాంత వర్జితమ్ ।**
**చిద చిత్పదగంభీరం ప్రణమామి వినాయకమ్ ॥**

దేవతలందరిలో ఆద్యుడు, ఆదిపూజ్యుడు, ఆది మధ్యాంత హితుడు, చిత్ స్వరూపుడు, చిద్రూపుండు, గంభీరుడు అయిన వినాయకునికి ఇంద్రుడు ప్రణామాలర్పించారు.

**వేదాంతైః సురసిద్దైశ్చాగమైరపి సుందరమ్ ।**
**సూక్ష్మం శాంతం బృహ స్థూలం ప్రణమామి గణేశ్వరమ్ ॥**

వేదాంతం, సురలు, సిద్ధులు మరియు ఆగమాలకంటే కూడా సుందరమైన సూక్ష్మ బుద్ధి కలిగిన, శాంతిస్వభావుడు, బృహదాకారం కలిగి, స్థూలంగా ఉండే గణేశునికి (ఇంద్రుడు) నేను ప్రణామాలర్పిస్తున్నాను.

**శాంతం చిత్ ద్వయం దేవం విమర్శో ధ్భవరూపితమ్ ।**
**తత్వసారం మహాతత్వం ప్రణమస్యే గణేశ్వరమ్ ॥**

శాంతం, చిత్, అద్వయ, దేవ, విమర్శోద్భవ చూపు కలిగిన తత్వ సారుడు, మహత్తత్వం కలిగిన గణేశునికి, నేను (ఇంద్రుడు) ప్రణమిల్లుతున్నాను.

**బ్రహ్మో ద్వయానవచ్ఛేద్యం శివాద్వయ విబోధితమ్ ।**
**స్వప్రకాశం పరాత్పరం ప్రపద్యే తం వినాయకమ్ ॥**

ఇంద్రుడు బ్రహ్మాద్వయుడు, అనవచ్ఛేద్యుడు, స్వప్రకాశుడు అయిన గణేశుని శరణు వేడుతున్నాడు.

**మోదకాహార పరమం సాక్షమాలాకరం పరమ్ ।**
**త్రినేత్రం గణవక్త్రం చతం ప్రపద్యే మహేశ్వరమ్ ॥**

ఇంద్రుడు పరమ పవిత్రమైన అక్షమాలను చేతి యందు ధరించిన వాడు, లడ్డూల భోజనంతో ప్రసన్నమయ్యే వాడు, త్రినేత్రుడు, గుణవక్త్రుడు అయిన మహేశ్వరుని శరణు కోరుతున్నాడు.

**సుదత్తం పరశుం చైవ ధారయంతం భుజద్వయే ।**
**రక్తవస్త్రాం బరధరం రక్త మాలాధరం తథా ॥**

యివ్వబడిన పరుశువును రెండు భుజముల యందు ధరించువాడును, రక్త వస్త్రాభరణాలు ధరించిన వాడు అగు మహేశ్వరుని శరణు పొందుతున్నాను.

**విఘ్న రాశీన్వికిరంతం కరోత్క్షేపం ముహుర్ముహుః ।**
**అనంతం పరమం తత్వం సారాత్సార తరంపరమ్ ।**
**వేదాగమం ప్రపద్యే గణనాయకమ్ ॥**

విఘ్నాల సమూహాన్ని నష్టపరచువాడు, అనంతుడు, పరమ తత్వాన్ని తెలిసిన వాడు, సారాల నుండి సారాల గురించి తెలుసుకున్నవాడు, వేదశాస్త్ర పారంగతుడు...

**అప్రమేయగుణ్యా యాపి వృక్షాయ వరవర్ణిని ।**
**వినాయకాయ దేవాయ భూయో భూయో నమో నమః ॥**

వరవర్ణిని! అప్రమేయ గుణ స్వరూపుడైన వృక్ష వినాయకుడికి మళ్ళీ-మళ్ళీ నమస్కారం చేస్తున్నాడు.

## శ్రీ భైరవ ఉవాచ - శ్రీ భైరవుడు చెప్పారు

**ఇత్యం గణపతిః శ్రుత్వా వాచం సురపతేస్తదా ।**

**పరం క్రోధం సంజహార దృశాపశ్యత్సురేశ్వరమ్ ॥**

ఈ విధంగా స్తుతి చేసిన యింద్రుని స్తుతి వచనాలు విని గణపతి తన క్రోధాన్ని మరచిపోయారు. అపుడు యింద్రునికి, గణేశుడు దృష్టిపాతాన్ని చేశారు.

**సోచయామాస తం బాహుం గణేశః పరయాముదా ।**

**దేవోపి స్వం జగామాఘు ధామ కామ సమన్వితః ॥**

ఇంద్రుని స్తుతికి అత్యంత ప్రసున్నుడైన గణపతి, ఇంద్రుని యొక్క బాహుస్తంభన నుండి విముక్తి కలిగించాడు. ఇంద్రుడు తన కోరిక తీరడంవలన మహాదేవుని పుత్రుడైన మంత్ర వినాయకుడికి ప్రణామం చేసి తన దారిని పట్టి, స్వగృహానికి వెళ్లిపోయాడు.

**ప్రణి పత్య మహేశస్య సూనుం మంత్ర వినాయకమ్ ।**

**క్రోధ సంహారకం నామ స్తోత్రం గణపతేః సదా ।**

**త్రికాలం శ్రద్ధయా యుక్తః పఠన్ముచ్చేత సంకటాత్ ॥**

మహాదేవుని పుత్రుడైన మంత్ర వినాయకునికి ప్రణామంచేసి, క్రోధసంహారకుడైన గణపతి స్తోత్రాన్ని శ్రద్ధగా మూడు కాలాలయందు పఠనం చేసే మానవులు సంకటాల నుండి విముక్తులవుతారు.

**తతో గణపతిర్దేవి తృషితఃక్షుధితోపిచ ।**

**భుక్త్వా స్వాదుఫలం తత్ర పపౌ గంగాంసుపుష్కలామ్ ॥**

ఓ దేవీ! దీని తర్వాత ఆకలి – దాహంతో ఉన్న గణపతి, సుమధుర ఫలాల్ని ఆరగించి, పుష్కల గంగా జలాన్ని త్రాగారు.

**పీత్వా గంగాం స విఘ్నేశస్తదా లంబోదరో భవత్ ।**

**లంబోదరోతి వై నామ్నా హ్యాజుహావ రహస్తదా ॥**

అతడు గంగాజలాన్ని త్రాగిన గణపతి లంబోదరుడయ్యాడు. అప్పటినుండే లంబోదరుడు అని పిలువబడుతున్నారు. లంబోదరుడైన గణపతి, ఈ కొత్త పేరుతో ఏకాంతంగా హోమం చేశారు.

**శుష్కాం దృష్ట్వా తత్ర గంగాహరో గణపతేః ప్రియే ।**

**ఢమరుణ హంతస్య హ్యాదార ముదరంతదా ॥**

ఓ ప్రియా! అక్కడ గంగాజలమంతా త్రాగేసిన గణపతి లంబోదరుడు కాగా, ఎండిపోయిన గంగను పునరుజ్జీవితురాల్ని చేయుటకై శివుడు ఢమరుకాన్ని ప్రయోగించారు.

**అవమ్ న్ముఖతో గంగాం తదా గణపతిః ప్రియే ॥**

ఓ ప్రియా! అప్పుడు గణపతి గంగను ముఖంనుండి విడిచివేశారు.

**యస్మాలంబోదరాత్తస్య గణేశస్య వినిసృతా ।**

**తస్మాత్ప్రోక్తా పురా విద్భిర్మహాలంబోదరీనదీ ॥**

ఆ గణేశుని లంబోదరం నుండి విడుదలైన గంగా మాతను, పురాతన కాల తత్త్వవేత్తలు – మహాలంబోదరీ నదిగా అభివర్ణించారు.

**లంబోదర్యానరః స్నాత్వా ముచ్యతే సర్వకిల్విషైః ॥**

లంబోదరీ నదిలో స్నానం చేయడం వలన మనుష్యులు సర్వ పాపాలనుండి విముక్తులవుతారు

**గో భూ హిరణ్య వాసాంసి లంబోదర నదీతటే ।**

**యో దదాతి ద్విజశ్రేష్ఠో హ్యనంత ఫలమాప్నుయాత్ ॥**

ఏ ద్విజశ్రేష్ఠులైతే లంబోదరీ నదీ తీరంలో ఆవు, భూమి, బంగారం, వస్త్రాలు దానం గావిస్తారో వారు అంతనమైన ఫలాన్ని పొందుతారు.

**లంబోదర నదీతీరే యః స్నాయా త్వరయాముదా ।**

**స యాతి శివసాలోక్య యత్ర గత్వాన శోచతే ॥**

ఎవరైతే లంబోదరి నదీతీరంలో పరమ పవిత్ర మనసుతో, ప్రసన్నంగా ఉండి, స్నానం చేస్తారో వారంతా శివసాయుజ్యాన్ని పొందుతారు. వారికి ఇక శోకం అనేది ఉండదు.

**ఇతితే కథితం దేవి లంబోదరీ నదీశుభా ।**

**శ్రుత్వా సుభక్తితః పుంభిః మహాపాతకనాశినీ ॥**

ఓ దేవి! ఈ విధంగా శుభప్రదమైన లంబోదరీనదీ ప్రాశస్త్యాన్ని గురించి నీకు వివరించాను. ఎవరైతే ఈ కథను వింటారో వీరు మహాపాపాల నుండి విముక్తులవుతారు.

**ఇత్యేష పటలో గుహ్యః కలికల్మషనాశనః ।**

**శ్రుతో నుధ్యాతః పఠితో మహాపాపాపనుత్తయే ॥**

ఈ విధంగా ఈ వృతాంతం కలియుగ కల్మషాల నాశనం చేసే అతి రహస్యమైన విషయం. విన్నవారికి, చదివిన వారికి, తలచిన వారికి, మహా పాపాల నుండి ముక్తిని కలుగజేస్తుంది.

**శృణు దేవి! ప్రవక్ష్యామి భృగుతీర్థ మనుత్తమమ్ ।**

**యచ్ఛ్రుత్వా ముచ్యతే జంతుః మహా పాతక పింజరాత్ ॥**

ఓ దేవీ! వినండి. నీకు నేను భృగు తీర్థ ప్రాశస్త్యాన్ని గురించి వివరిస్తాను. దీనిని వినడం వలన, విన్న వారందరు మహా పాపాల పంజరాన్నుండి విముక్తి పొందవచ్చు.

**భృగుర్మునివరో దేవి పరిశీలవనేశుభే ।**

**తపశ్చచార సుమహద్దేవైరపిసుదుష్కరమ్ ॥**

ఓ దేవి! మునిశ్రేష్ఠుడైన భృగువు శుభపరిశీలనవనంలో దేవతల గురించి కూడా మహాశక్తి వంతమైన తవం ఆచరించాడు.

**దివ్యం వర్ష సహస్రం తు పరిశీలయుతే వనే ।**
**జగామ పరమర్షేశ్చ నియతస్య పరాత్మని ॥**

ఈ విధంగా పరిశీలయుత వనంలో పరమాత్మ గురించి పరమ ఋషి భృగువు తపమాచరించారు.

**ఆజగామ తదా తంతు విష్ణుర్ దర్శయతుం ముదా ।**
**సర్వేర్దేవగణైః సార్ధం భృగుః ప్రోవాచతం హరిమ్ ॥**

అప్పుడు సంతోషించిన మహావిష్ణువు, మునికి దర్శనం యివ్వడానికి వచ్చారు. దేవతలందరితో కూడిన భృగువు విష్ణువుతో యిలా అన్నారు.

**భృగువువాచ - భృగువు చెప్పారు**

**విష్ణో జిష్ణో మహా విష్ణుః ప్రభవిష్ణుః జగత్పతే ।**
**అప్రమేయాంత గుణ భూయో భూయశ్చతే నమః ॥**

హే విష్ణో! జిష్ణో! మహావిష్ణో! జగత్పతే! అప్రమేయ! అనంతగుణ సంపన్నా! నీకు పదే పదే నమస్కారములు.

**ఇతి స్తుత్వా మహావిష్ణుం ప్రభవిష్ణు సురేశ్వరమ్ ।**
**దండవత్ప్రణిపత్యాశు భూయో భూయో నమస్కరోతు ॥**

ఈ విధంగా భృగువు మహావిష్ణువునూ! ప్రభవిష్ణువునూ! సురేశ్వరునికి దండప్రణామా లర్పించారు.

**ఉత్థాప్య ప్రణతం తత్ర భృగుం విష్ణుః సనాతనః ।**
**ఆనందా శ్రుపరిక్లిన్నం మూర్ధాని తంమునిమ్ ॥**

అక్కడ మహావిష్ణువు, భృగువు, పరస్పరం ఆలింగ్యం చేసుకున్నారు.

**ఆలింగంతుః అన్యోన్యం భృగువిష్ణు మహేశ్వరి ।**

ఓ మహేశ్వరి! భృగువు చేసిన తపస్సుతో సంతుష్టుడైన మహావిష్ణువు, భృగువుని ఆలింగనం చేసుకున్నాడు.

**తదంగప్రస్వేద భవేర్జలైః పరమపావనైః ।**
**పుణ్యం తీర్ధమభూద్దేవి పరిశూలవనేశుభే ॥**

ఓ దేవీ! ఈ విధంగా ఆలింగనం చేసుకోవడం వలన ఉద్భవించిన చెమటనుండి, ఆ పరిశూలనవనంలో పుణ్యతీర్ధం ఆవిర్భవించింది.

**భృగోరాలింగనాద్యస్మాద్ధరిస్వే దసముద్భవమ్ ।**
**పుణ్యం తత్ప్రథితం తస్మాద్ భృగుతీర్ధ మహేశ్వరి ॥**

ఓ మహేశ్వరి! భృగువు, హరి ఆలింగనం వలన ఉద్భవించిన చెమట – పుణ్యప్రదమైన భృగు తీర్ధంగా పిలవబడుతుంది.

**భృగుతీర్ధే నరః స్నాత్వా దత్వాతామ్ర... ।**
**వస్త్రం చ రత్నదీపం చ దద్యా ద్యత్నేన మానవః ॥**

భృగుతీర్థంలో మనుష్యులు స్నానం చేసి రాగానే దానం చేయడం, వస్త్రాలు దానం చేయడం చలా మంచిది.

**భృగుతీర్థం నరస్నాత్వా పుణ్యం ప్రాప్నోత్యనుత్తమమ్ ॥**

భృగు తీర్థంలో మానవులు స్నానం అత్యంత పుణ్యప్రదమైనది.

**భృగుతీర్థే మహావిష్ణుః స్వేదోద్భూతే మహేశ్వరి ।**
**స్నాత్వా పోత్వా ప్రముచ్యేత బ్రహ్మ హత్యాది కోటిభిః ॥**

ఓ మహేశ్వరి! మహావిష్ణువు యొక్క చెమటనుండి ఉద్భవించిన పవిత్ర జలం భృగు తీర్థంలో స్నానం చేయడం, ఆజలాన్ని గ్రహించడం వలన, మానవులు కోట్లాది బ్రహ్మహత్యా పాపాలనుండి విముక్తులవుతారు.

**శ్రాద్ధం కుర్వాతీర్థ వరే భృగోః పరమపావనే ।**
**పితరః తృప్తి మాం మాంతి శతకల్పం నసంశయః ॥**

పరమ పవిత్రమైన, శ్రేష్ఠమైన భృగుతీర్థంలో స్నానం ఆచరించడం వలన పితృదేవతలు శత-శతకల్పాలు సంతుష్టిని పొందుతారు. ఇందులో ఎటువంటి సందేహం లేదు.

**శుభేవై భార్గవే క్షేత్రే స్నాత్వా పీత్వా చ సుందరి ।**
**వరో నలిప్యతే పాపైః పద్మపత్ర మివాంభసి ॥**

ఓ సుందరీ! శుభ భార్గవ క్షేత్రంలో స్నానం చేసి ఆజలాన్ని స్వీకరించిన మనుష్యులు జలాన్ని పట్టుకున్న కలువ ఆకులవలె పాపాలను అంటిపెట్టుకుని ఉండరు.

**భూయో భూయః కిముక్తేన నరః పాతకవాంకలౌ ।**
**భృగుతీర్థం సమాసాద్య ముచ్యతే సర్వకిల్విషాత్ ॥**

మళ్లీ-మళ్లీ చెప్పనేల! లే యేల! కలియుగంలో పాపులైన మానవులు అందరు భృగుతీర్థం వలన పునీతులవుతారు.

### శ్రీదేవ్యువాచ - శ్రీదేవి చెప్పింది

**భృగుతీర్థ మహాత్మ్యం శ్రుత్వా ప్రేతాస్మి సుందర ।**
**ఇదానీం శ్రోతు మిచ్ఛామి నీలగంగా సముద్భవమ్ ॥**

ఓ సుందరా! భృగుతీర్థం యొక్క విశిష్ఠతను విన్న నేను అత్యంత సంతోషంగా ఉన్నాను.

**యచ్ఛృత్వా ముచ్యతే జంతుః కోటిజన్మ భవైరఘైః ॥**

ఈ వృత్తాంతం విన్న మానవులు కోటి-కోటి పాపాలనుండి విముక్తులవుతారు.

### శ్రీ ఈశ్వర ఉవాచ - ఈశ్వరుడు చెప్పారు

**శృణు దేవి ప్రవక్ష్యేహం నీలగంగా సముద్భవమ్ ।**
**యచ్ఛృత్వా ప్రాప్యతే మర్త్యేః అగ్నిష్టోమ ఫలంప్రియే ॥**

ఓ దేవి! వినుడి. నీలగంగ ఉద్భవించిన తీరును యిపుడు వివరిస్తాను. ఈ వృత్తాంతం వినడం వలన మనుజులకు అగ్నిష్టోమ యజ్ఞ ఫలం లభిస్తుంది.

**ఏకదా క్రీడ తస్తస్య శివస్య వరవర్ణిని ।**
**దేవ్యాం సౌరత సంలాపై రన్యైః క్రీడనకైరపి ॥**

**అక్షిణీ – తస్య పార్వత్యా వరవర్ణిని ।**
**కలాంజనాథ వదనం సభూతస్య సుందరి ॥**

ఓ వరవర్ణిని! ఒకసారి పార్వతితో కూడి క్రీడ సలుపుచున్న మహేశ్వరుని రెండుకళ్లు

**కాలాంజనాంగితం దృష్ట్వా ముఖందేవస్య పార్వతి ।**
**దర్శయా మాస వై తస్మైః ఆదర్శం విమలం తదా ॥**

కాలాంజనం, కాటుకతో నిండిపోయిన పరమేశ్వరుని ముఖాన్ని అద్దంలో చూసుకోవలసిందిగా పార్వతి కోరింది.

**దృష్ట్వాంజనాక్త వదనం స్వం దేవో భగవాన్హరః ।**
**జటాభిరౌక్షద్వదనం, కాలాంజన యుతం శుభమ్ ॥**

మహాదేవుడు తన ప్రతిబింబాన్ని (ముఖాన్ని) అద్దంలో చూసుకొని నల్లని ఆ కాటుకను తన జటలతో తుడుచుకున్నారు.

**ప్రక్షాలాయామాస తదా వదనం గంగయాశివే ।**
**సా వై గంగా సముత్పన్నా కాలాంజన నిభాభవత్ ॥**

ఓ శివే! అపుడు శివుడు గంగా జలంతో తన యొక్క ముఖాన్ని ప్రక్షాళనం చేసుకున్నారు. అప్పుడు ఉ ద్భవించిన గంగ అంజనంతో (నల్లని కాటుకతో) కలిసిపోయింది.

**నీల గంగేతి విఖ్యాతా మహాపాతకనాశినీ ।**
**నీలగంగాం నరః స్నాత్వా మహాపాపైః ప్రముచ్యతే ॥**

మహాపాపాలు నశింపజేసే 'నీల గంగ' ఆ శివుని ముఖ ప్రక్షాళనంతో ఉద్భవించింది. నీలగంగలో స్నానం చేయడం వలన మనుష్యులు మహాపాపాలనుండి విముక్తిని పొందుతారు.

**నీల్యంగధారణ స్పర్శాత్త ద్వత్సంసర్గతో...**
**ఆత్మ దోషాది స్త్రీణాం వైనాశం సానయతి పరమ్ ॥**

నీలగంగను ఒంటి యొక్క అంగాలకు ధరించడం వలన, స్పృశించడం వలన, స్త్రీలయొక్క ఆత్మ దోషాల నుండి దూరం కావచ్చు.

**నీలగంగామృదంచాపి యో దద్యాదంగకేస్వకే ।**
**సయాతి బ్రహ్మసదనం యత్ర గత్వానశోచతే ॥**

నీలగంగలో ఉండే మట్టిని ఎవరైతే తమయొక్క శరీర అవయవాలకు పట్టిస్తారో, వారు బ్రహ్మసదనం పొందుతారు, బ్రహ్మలోకం ప్రాప్తిస్తుంది. అక్కడ శోకం అనేదే ఉండదు.

**తథా నీలజలం పుణ్యం మహాపాపప్రణాశనమ్ ॥**

ఈ నీలగంగ మహా పాపాలను సైతం తుడిచివేస్తుంది.

**నీలగంగగానదీపుణ్యే స్నానాంజల శుభే జలే ।**
**సయాతి శివసాయుజ్యం యత్రగత్వా నశోచతే ॥**

నీలగంగానదీ స్నానం, జల గ్రహణం వలన మనుష్యులు శివసాయుజ్యాన్ని పొందుతారు. ఆ శివలోకంలో శోకం అనేది ఉండదు.

**ఇతి తే కథితం దేవి మహాత్మ్య మమరోత్తమే ।**
**భృగోః క్షేత్రస్య నీలాయా మహాపాప ప్రణాశనమ్ ॥**

ఓ అమరోత్తమే! దేవి! ఈ విధంగా భృగుక్షేత్రంలో నీలగంగ యొక్క మహాత్మ్యం నీవు తెలుసుకున్నావు. దీని వలన మహాపాపాలు తొలగిపోతాయి.

**ఇత్యేష పటలో గుహ్యో స్త్రీణాం పాప ప్రణాశనః ।**
**ఈశ్వరీ వచనాద్దేవి త్రిమలఘ్నః ప్రకీర్తితః ॥**

ఓ దేవి! స్త్రీల యొక్క పాపాలను తుడిచిపెట్టివేసే ఈ అద్భుత రహస్య వృత్తాంతం ఈశ్వర – పార్వతి అనుగ్రహం వలన మూడు మలాలను సమూలంగా నిర్మూలించివేస్తుంది.

**భైరవ ఉవాచ - భైరవుడు చెప్పాడు**

**శ్రుణుదేవి ప్రవక్ష్యామి స్థాణ్వాశ్రమవనంమహత్ ।**
**యచ్ఛ్రుత్వా ముచ్యతే జంతుః మహాపాతక కోటిభిః ॥**

ఓ దేవి! మహాస్థాణు – ఆశ్రమ వన వృత్తాంతాన్ని నీకు వివరిస్తాను. శ్రద్ధగా విను. ఈ వృత్తాంతం వినడం వలన కూడా జనులు, కోటానుకోట్ల పాపాల నుండి విముక్తులవుతారు.

**పురా చచార సుమహత్తపో హైమవతేనగే ।**
**గిరీశో ద క్షతనుజా విశ్లేషి తతను శివః ॥**

పూర్వయుగంలో దక్షప్రజాపతి కూతురైన సతీదేవి ఆలింగనం కలిగిన శరీరం కలవాడైన గిరీశుడు (శివుడు) హిమాలయ పర్వతాన తపస్సు ఆరంభించాడు.

**దివ్యం వర్ష సహస్రాంతే సమాధి నిరతో భవత్ ।**
**తత్రైవ పార్వతి దేవి హరసేవార్ధ మాగతా ॥**

ఆ విధంగా శివుడు సహస్ర వర్షాలు/సంవత్సరాలు సమాధి స్థితిలో ఉండిపోయారు. అప్పుడే పార్వతిదేవి శివుని సేవ గురించి అక్కడకు వచ్చింది.

**సేవాపరాహ్యభూతత్ర చిరందేవి మహేశ్వరీ ।**
**స్థాణువత్సంస్థితో యత్ర మహేశస్తపసి స్థితః ॥**

చాలా కాలం వరకు మహేశ్వరీదేవి అక్కడ శివునిసేవలో లీనమై ఉండిపోయింది. అక్కడే స్థాణువుగా మారిన శివుడు తపస్సు – సమాధి స్థితిలో ఉండిపోయారు.

**స్థాణ్వాశ్రమస్తతః ప్రోక్తో మహాపాతక నాశనః ॥**

ఏ ప్రదేశంలో అయితే శివుడు స్థాణువుగా మారి తపస్సు చేస్తున్నారో ఆ ప్రదేశం, ఆ తర్వాత కాలంలో స్థాణు ఆశ్రమంగా పిలవబడసాగింది. మహాపాపాలు వినాశం చేసే స్థాణు ఆశ్రమంగా ఆ ప్రదేశం ప్రసిద్ధి పొందింది.

**స్థాణ్వాశ్రమ సమీపే తూయః స్నానాయాత్సురవందితే ।**
**సయాతి శివసదనం యత్ర గత్వాన శోచతే ॥**

ఓ సురవందితే । స్థాణు ఆశ్రమం వద్ద ఎవరైతే స్నానం చేస్తారో, వారు శివలోకానికి వెళతారు. వారికి కూడా ఎటువంటి శోకం ఉండదు.

**స్థాణ్వాశ్రమే తు యోదేవి శ్రాద్ధం కృత్వా విధానతః ।**
**పితరః తృప్తి మా యాంతి శత కల్పంన సంశయః ॥**

ఓ దేవి! స్థాణు ఆశ్రమం స్థానం వద్ద ఎవరైతే విధిపూర్వకంగా పితృదేవతలకు శ్రాద్ధ–తర్పణాలు అర్పిస్తారో, వారియొక్క పితృదేవతలకు, శతకల్పాల సమయం వరకు సంతుష్టి / తృప్తి కలిగి, వారు తమ ఆశీస్సులను అందిస్తారు.

**మహా పాతక యుక్తో వాయుక్తో వాః ఉపపాతకైః ।**
**స్థాణ్వాశ్రమవనే పుణ్యే ముచ్యతే సర్వకిల్బిషైః ॥**

ఏ పురుషుడు అయితే మహాపాపాలు చేస్తాడో, ఉపపాతకాలు ఆచరిస్తాడో అతడు స్థాణు ఆశ్రమంలో స్నాన, జలపానం చేయటం వలన వాటి అన్నింటి నుండి విముక్తి పొందుతాడు.

**గవాంకోటి సహస్రస్య సమ్యగ్ దానస్య యత్ఫలమ్ ।**
**తత్ఫలం కోటిగుణితం స్నాత్వా స్థాణ్వాశ్రమే జలే ॥**

సహస్ర కోటి ఆవులను దానం చేయగా ఎటువంటి ఫలం లభిస్తుందో, అంతటి మహత్తరమైన ఫలం, స్థాణు ఆశ్రమజలంలో స్నానం చేయడం వలన లభిస్తుంది.

**కురుక్షేత్రే ప్రయాగేచ గంగా సాగర సంగమే ।**
**స్నాత్వా యత్ఫల మాప్నోతి తత్స్థానోర్దర్శనా ప్రియే ॥**

ఓ ప్రియా! కురుక్షేత్రం, ప్రయాగ మరియు గంగా సాగర సంగమంలో స్నానం చేయడం వలన ఏ ఫలం అయితే లభిస్తుందో, ఆ ఫలం స్థాణు దర్శనంతో లభిస్తుంది.

**స్థాణా వాశ్రమ సమీపేతు స్నానం కృత్వా విధానతః ।**
**అశ్వమేధాది యజ్ఞానాం గోదానానాం పరం ఫలమ్ ॥**

స్థాణు ఆశ్రమం వద్ద స్నానం చేయడం వలన, అశ్వమేధ యాగం చేసినంత ఫలం, గోదానాలు చేసిన ఫలం లభిస్తుంది.

**క్షౌమా హిరణ్యం వస్త్రం వా పరవుంపుణ్య మాప్నుయాత్ ।**
**దేవావర్చన మత్ర కుర్వః తిల తర్పణ మేవచ ।**
**జపంశ్చ ముచ్యతే జంతుః మహాపాతక కోటిభిః ॥**

**స్థాణ్వాశ్రమే భక్త్యా కుర్వన్ వైకిల్బి షాపహమ్ ।**
**నకరోతి మహాస్నానం దానంవా జగదంబికే ।**
**సయాతి నరకం ఘోరం జన్మ జన్మని పాతకే ॥**

స్థాణు ఆశ్రమ సమీపంలో పట్టు వస్త్రాలు, సువర్ణం, లేదా వస్త్రదానం చేయడం వలన ఎక్కువ పుణ్యం లభిస్తుంది. ఎక్కడైతే దేవతార్చన, పితరులకు తిలతర్పణాదులు, తపస్సు చేయడం వలన కోటిరెట్లు పుణ్యం లభిస్తుందో ఆ స్థానమే స్థాణు ఆశ్రమ ప్రాంతం. ఓ జగదంబికా! ఏ మనుజుడైతే స్థాణు ఆశ్రమ సమీపంలో విధి పూర్వకంగా, భక్తితో స్నానం చేయకుండా ఉంటాడో, దానం చేయకుండా ఉంటాడో, అతడు జన్మ జన్మాంతరాల పాపిగా పిలువబడి, ఘోరమైన నరకానికి పోతాడు.

**తస్మమా స్థాణ్వాశ్రమే భక్త్యా సంధ్యా తర్పణ మాచరేత్ ।**
**సంధ్యా కోటి గుణా ప్రోక్తా తర్పణంస్యా దనంతమమ్ ॥**

అందువల్లనే స్థాణు ఆశ్రమం వద్ద విధిపూర్వకంగా, జపతపాలు, స్నాన సంధ్యలు, పితృ తర్పణ కర్మలు ఆచరించి తీరాలి.

**ఈశ్వర ఉవాచ - ఈశ్వరుడు చెప్పారు**

**రాక్షసాశ్చ పురాదేవం దర్శనార్థము పాగతాః ।**
**దేవైః సార్థంచమిలితాః స్థాణ్వాశ్రమే సమంతతః**

పూర్వకాలం దేవతలతో కలసి ఉండే రాక్షసులు, దైవ దర్శనం కోసం స్థాణు ఆశ్రమప్రాంతానికి వచ్చేవారు.

**అహం పూర్వ మహం పూర్వమిత్యేవం స్పర్ధయాపురా ।**
**కలహం చక్రిరేఽన్యోన్యం భుజా భుజి మహేశ్వరి ॥**

ఓ మహేశ్వరి! పూర్వ యుగంలో నేను ముందు నేను ముందు అంటూ, ఒకరితో ఒకరు కలహించుకుంటూ వారిలో వారు రాక్షసులు కలహించుకుంటూ ఉన్నారు.

**గిర్యారోహణకాలే తుదైత్యాః పిష్టాః సురోత్తమైః ।**
**పిష్టా దైత్యాస్తత్ర గిరౌ లీనాస్తత్రైవ సుందరి ॥**

ఓ సుందరి! పర్వతాన్ని ఎక్కే సమయములో దేవతలు, దైత్యులను త్రుంచివేయసాగారు. ఆ పర్వతంపై త్రుంచ బడిన దైత్యులు అక్కడే లీనమైపోయారు.

**దైత్యాన్ పిష్టాన్ దేవగణా దృష్ట్వా హర్ష మవాప్నుయుః ।**

త్రుంచబడిన రాక్షసులను చూపిన దేవతలు ప్రసన్న వదనులు అయ్యారు.

**యస్మిన్ గిరౌ దేవగణైః పిష్టాః దైత్యాః సముతతః ।**
**స గిరిః పరమోద్వారః పేషాఖ్యః ప్రథితోభువి ॥**

ఏ పర్వతంపై నాలుగువైపులా దేవతలు, రాక్షసులను పిండి-పిండి చేసారో అక్కడ ఉన్న పరమోద్వారపర్వత "పేష" అను పేరుతో జగత్ ప్రసిద్ధి పొందింది.

**కురుక్షేత్రే ప్రయాగేచ గంగా సాగర సంగమే ।**
**స్నానాద్యత్ ఫల మాప్నోతి తత్పేషస్య తు దర్శనాత్ ॥**

కురుక్షేత్రం, ప్రయాగ మరియు గంగా సాగర్‌లో స్నానం చేయడం వలన ఏఫలం వస్తుందో ఆ ఫలం పేష దర్శనంలో వస్తుంది.

**గిరే రారోహణే దేవి యావంతో రేణుబిందవః ।**
**తావంతి వాజపేయాని ప్రాప్నోత్యేవ నసంశయః ॥**

ఓ దేవి! ఆ పర్వతం ఎక్కడం వలన, అక్కడ ఉన్న రేణు బిందువులు ఎన్ని ఉన్నాయో, అంతే పరిణామంలో వాజపేయ యజ్ఞం యొక్క ఫలం దొరకుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

**నైమిషే చ ప్రయాగే చ గంగా సాగరసంగమే ।**
**వారణాస్యా శత గుణ సహస్రం కురుజాంగలాత్ ॥**

నైమిషంలో (నైమిశారణ్యం) ప్రయాగలో, గంగాసాగర సంగమంలో మరియు వారణాసిలో 100రెట్లు ఫలం లభిస్తే 'పేష' పర్వత దర్శనం వాటన్నింటికి రెట్టింపు ఫలాన్ని యిస్తుంది.

**పినష్టి యత్ర పాపాని నరోనియతమానసః ।**
**తతః ప్రోక్తం పురా విదుభిః పేషాఖ్యో గిరిరుత్తమః ॥**

నియమనిష్ఠలు కలిగిన పురుషుడు ఎక్కడైతే తన పాపాలకు ప్రక్షాళనం చేస్తారో, ఆ ప్రదేశమునకు ఉండే ఖ్యాతి కారణంగా, ఈ ప్రదేశాన్ని 'పేష' అని, అత్యుత్తమమైన పర్వతంగా పిలువబడుతోంది.

**ఆరోధుమిచ్ఛతి యస్తు గిరిందేవి సమంతతః ।**
**శ్రీశ్రీశ్రీ శితికంఠేషు ఇమం మంత్రమనుస్మరేత్ ॥**

ఓ దేవి! ఎవరైతే ఈ పర్వతాన్ని ఎక్కాలని భావిస్తారో, వారు "శ్రీశ్రీశ్రీ శితికంఠ" అనే మంత్రం జపిస్తే సర్వత్ర వారికి మంచి జరుగుతుంది.

**సబ్రహ్మ భవనం యాతి యత్రగత్వాన శోచతే ॥**

ఆ విధంగా చేసే వ్యక్తి బ్రహ్మ భవనం – బ్రహ్మ యొక్క నివాస స్థానానికి వెడతాడనడంలో ఎటువంటి సందేహం లేదు. అక్కడ దుఃఖమనేది ఉండదు.

**మహాంతి మేరు తుల్యాని పాపాని యది సుందరి ।**
**తాన్యత్య దర్శనాదేవం నాశమాయాంతి తత్క్షణాత్ ॥**

ఓ సుందరీ! మేరువుతో సమానమైన పాపాలు ఎన్ని చేసినప్పటికి, ఆ పాపాలన్నీ ఈ పర్వత దర్శనం చేసిన వెంటనే నష్టమైపోతాయి.

**సయాతి చశివస్థానం యత్రనాస్తి కతాకృతమ్ ।**
**విధినా యో నరోదేవి పేష మారుహతేనరః ॥**

ఓ దేవి! ఏ మనుష్యుడైతే విధిపూర్వకంగా ఈ పర్వతం యొక్క ఆరోహణం చేస్తారో, అతడు శివస్థానానికి వెళ్లిపోతాడు. అక్కడ చేయదగిన, చేయకూడని పనులు అంటూ ఏమీ ఉండవు. ఏ విధమైన శోకాలు ఉండవు.

**పాపసధాన్స్ పిష్టవాత్రపదం సదాశివంవ్రజేత్ ।**
**పేష దర్శన మాత్రేణ భూతాః ప్రేతాః పిశాచకాః ।**
**దాకిన్యా ద్యాశ్చ సర్వాస్థా నాశమాయాంతి తత్క్షణాత్ ॥**

ఈ ప్రదేశం వచ్చిన వెంటనే మనుజుడు తన సర్వపాప సమూహాన్ని ప్రక్షాళన చేసుకుంటాడు. భూత, ప్రేత, పిశాచ, ఢాకినీ మొదలైన శక్తులన్నీ 'పేష' దర్శన మాత్రాన నాశనమైపోతాయి.

**నమస్కరోతి దేవేశి పుణ్యం పేషగిరింనరః ।**
**ఆరుహ్య పుణ్యమాప్నోతి సత్యం సత్యం వరాననే ॥**

ఓ దేవేశి! వరాననే! పుణ్యప్రదమైన 'పేష'పర్వతాన్ని ఏ మనుష్యుడు ఎక్కుతాడో, నమస్కారంచేస్తాడో, అతనికి తప్పకుండా పుణ్యం లభిస్తుంది. ఇది సత్యం – సత్యం – సత్యం.

**ఇతి ప్రోక్తో మయాదేవి పేషస్య మహిమాగిరేః ।**
**శ్రుతోనుధ్యాతః పఠితః మహాపాతకనాశనః ॥**

ఓ దేవీ! ఈ పేష పర్వతం యొక్క కథను, వృత్తాంతాన్ని, నీకు నేను సమగ్రంగా వివరించాను. దీనిని చదివిన వారు, విన్నవారు, దీన్ని గురించి ధ్యానించేవారి మహాపాపాలు పూర్తిగా నాశనమైపోతాయనడంలో ఎటువంటి సందేశం లేదు.

**ఇత్యేషపటలో గుహ్యః ప్రోక్తస్తవ వరాననే ।**
**శ్రుతశ్చ పఠితశ్చాపి జ్యోతి ష్టోమాదియజ్ఞదః ॥**

హే వరాననే! ఈ విధంగా గుహ్యాతిగుహ్యం (రహస్యం) అయిన కథను నీకు వివరించాను. దీనిని వినడం వలన, చదవడం వలన కూడా జ్యోతిష్టోమ యజ్ఞం చేసినంత ఫలం లభిస్తుంది.

**శ్రీ భైరవ్యువాచ - శ్రీ భైరవి చెప్పారు**

**పేషో గిరిర్మయా దేవ శ్రుతో భవదనుగ్రహాత్ ।**
**సుశ్రమః నాగరాజః సర్పగోనాసమండితః ।**
**కృతార్థాస్మి కృతార్థాస్మి కృతార్థాస్మి నసంశయః ॥**

**అధునాశ్రోతుమిచ్ఛామి నాగస్యాపి మహేశ్వర ।**
**ప్రభావం చ సముత్పత్తిం కథయస్వప్రసాదతః ॥**

ఓ దేవా! మీ అనుగ్రహం వలన నేను, సుశ్రమ దాయకమైనది, నాగరాజుతో సమానమైన, సర్పగోనాస మండిత 'పేష' నామక పర్వతం గురించిన విశేషాలు విన్నాను. నేను సర్వదా మీకు కృతజ్ఞురాలను. కృతజ్ఞను – కృతజ్ఞను. యిందులో ఏమీ సంశయం లేదు. ఓ మహేశ్వరా! యిపుడు నేను నాగుల యొక్క ప్రభావం, వాటి ఉత్పత్తి, విశేషాలు గురించి కూడా వివరంగా వినగోరుతున్నాను.

**శ్రీ భైరవులు చెప్పారు**

**శ్రేణు సుశ్రోణి వక్ష్యామి శేషస్య నాగరూపిణః ।**
**మహాత్మ్యం చ ప్రభూతి చ సర్వపాప ప్రణాశనమ్ ॥**

ఓ సుశ్రోణి! వినండి. సమస్త పాపాలు నష్టపరిచే, నాశనం చేసే, నాగరూపమైన శేషనాగును గురించి వివరిస్తాను. శేషనాగ పర్వతం యొక్క ఉనికి, మహాత్మ్యం గురించి వివరిస్తాను.

**పురా కృతయుగే దేవి స్థాన చక్రే హిమాలయే ।**
**శిఖరే వే మహాపుణ్యే చామరేశ్వర సన్నిధౌ ॥**

ఓ దేవీ! ప్రాచీన కాలంలో సత్యయుగంలో మహాపుణ్యప్రదమైన హిమాలయ ప్రాంతలో, చామరేశ్వర్ అనే ప్రాంతం కలదు.

**పూజార్థం దర్శనార్థం తపోఽయం సురసుందరి ।**
**త్రిదశాః సిద్ధ గంధర్వా దేవ జాతి సమన్వితాః ॥**

ఓ సురసుందరీ! దేవజాతికి సంబంధించిన దేవతలు, సిద్ధులు, గంధర్వులు సుందర ప్రదేశంలో పరమేశ్వరుని పూజ, అర్చనలకై ఒక చోట సమావేశమయ్యారు.

**ఏత స్మిన్నంతరే కశ్చిద్వాతరూపధరోబలీ ।**
**దైత్యేంద్రో భేమహావీర్య స్తపోగర్వేణ గర్వితః ।**
**అత్రస్థాం సముద్ధాందేవా న్నీరయామాస శక్తితః ॥**

ఈ మధ్యలో తపస్సు గర్వంతో, గర్వితుడైన భూస్వరూపులు, మహా పరాక్రమవంతులు, అయిన మహాబలి వాయురూపం ధరించి, ఒక దైత్యేంద్రుని శక్తివల్ల, అక్కడ ఉన్న దేవతలందరిని ప్రేరేపించాడు.

**తతో దేవా మహేంద్రేణ శరణం పరమేశ్వరమ్ ।**
**నికటస్థం సమాజగ్ముః స్తుతిభిః పరితోషయన్ ॥**
ఆ తర్వాత, ఇంద్రాది దేవతలు స్తుతిగానంచేస్తూ పరమేశ్వరుని చరణాల వద్ద శరణుపొందారు.

**దేవా ఊచుః - దేవతలు చెప్పారు**

**నమస్తే దేవదేవాయ శంభవే పరమాత్మనే ।**
**జగస్థితి వినాశాయ హేతు భూతాయవై నమః ॥**

ఓ దేవాదిదేవా! శంభు, పరమాత్మా, నీఉ మా నమస్కారం. జగత్తు యొక్క స్థితి మరియు వినాశనానికి కారణభూతుడవైన నీకు మా నమస్కారాలు తెలియచేస్తున్నాము.

**త్వం మాతా సర్వభూతానాం త్వమేవ జగతాం పితా ।**
**త్వం సుహృద్బంధురేవాసి తతో నాన్యజ్జగత్రయే ॥**

నీవే సమస్త ప్రాణికోటికి తల్లి వంటివారు. నీవే ఈ సంసారానికి తండ్రి వంటి వారు. నువ్వే మిత్రుడవు, నువ్వే విద్వాంసుడవు, నిన్ను మించి శక్తివంతులు ఎవరూ మూడు లోకాలలో లేనే లేరు.

**అనాధానాం తునాథస్త్వమగతినాం గతిస్థతా ।**
**ఆర్తానా మార్తిహా త్వం వైత్వమేవ శరణం విభో ॥**

అనాధలకు నీవు నాధుడవు. గతిహీనులకు నీవే గతివి. దుఃఖంతో బాదపడేవారి దుఃఖాన్ని నీవు నాశనం చేస్తావు. మేమందరం నీ శరణు కోరుచున్నాము.

**ఇతి స్తుత్వా మహాదేవ ప్రాదురాసీద్దయానిధిః ।**
**ఉవాచ శ్లథయా వాచా దేవానాం దుఃఖ భాజినామ్ ॥**

ఈ విధంగా స్తుతించడం వలన దయా సాగరుడైన మహేశ్వరుని యొక్క ప్రాదుర్భావం జరిగింది. దుఃఖితులైన దేవతలను చూచి కోమల కంఠంతో పరమేశ్వరుడు యిట్లు చెప్పారు.

**సర్వశ్రుతం మయాదేవా దైత్యేంద్రస్య దురాత్మనః ।**
**మయా సంవర్ధితా దైత్యాచ్ఛేత్తుం నార్హాః సురాధిపాః ॥**

ఓ దేవతలారా! దురాత్ముడైన దేత్యేంద్రుని విషయం అంతా నేను తెలుసుకున్నాను. ఈ దైత్యులకు నేను పాలన – పోషణ కర్తను. అందుకే వీరిని వధించడానికి వీరు యోగ్యులుకారు.

**తస్మాద్ వ్రజధ్వం శరణం శరణార్తి ప్రణాశనమ్ ।**
**భగవంతం చతుర్బాహుం శంఖ చక్రగదాధరమ్ ।**
**క్షీరసాగర మధ్యస్థం శేషశాయినమేవచ ॥**

అందువల్ల శరణార్థులై వచ్చిన మీ పీడలు తొలగించడానికి, మీ దుఃఖ నివారణకొరకు చతుర్భుజుడు, శంఖ, చక్ర గదాధరుడు క్షీరసాగరంలో శేషతల్పంపై శయనించే శ్రీ మహావిష్ణువును మీరు శరణు వేడండి.

**ఇతి విసృజ్యతాన్ దేవాన్నంతర్ధింప్రాప్తవాన్ హరః ।**
**తతో దేవగణాః సర్వే హర్ష సంపూర్ణ మానసాః ।**
**క్షీరాంబుధి ప్రాప్య తుష్టాస్తుతుష్టు వుర్జగతాం పతిమ్ ॥**

ఈ విధంగా దేవతలందరికి తెలియపరచి, మహేశ్వరుడు అంతర్ధానమయ్యారు. ఆ తర్వాత సమస్త దేవతలు పులకిత మనస్కులై, వైకుంఠానికి వెళ్లి అక్కడ క్షీరసాగరం చూసి ప్రసన్నవదనాలతో శ్రీమహావిష్ణువును ప్రసన్నంగావించ సాగిరి.

**దేవా ఉచుః - దేవతలు చెప్పారు**

**నమో నమో హ్యనంతాయ రూపాతీతాయవై నమః ।**
**నమః సర్వరూపాయ సర్వాతీతాయవై నమః ॥**

ఓ దేవాదిదేవా! శంభు, పరమాత్మా, నీఉ మా నమస్కారం. జగత్తు యొక్క స్థితి మరియు వినాశనానికి కారణభూతుడవైన నీకు మా నమస్కారాలు తెలియచేస్తున్నాము.

**గణేశాయ గుణజ్ఞాయ గుణాతీతాలయవై నమః ।**
**సర్వేశాయ చ సర్వస్మై చ నమః ॥**

ఓ గణేశా! గుణజ్ఞా! గుణాతీత స్వరూపా! నీకు నమస్కారములు. ఓ సర్వ స్వరూపా! సర్వేశా! నీకు వందనములు.

**వేదాయ వేదరూపాయ వేదగమ్యాయతే నమః ।**
**ధ్యానాయ ధ్యానగమ్యాయ ధ్యానాతీతాయ వైనమః ॥**

ఓ వేద స్వరూపా! వేద-వేదగమ్యాయ! నీకు మా వందనములు. ఓ ధ్యాన స్వరూపా! ధ్యానగమ్యా! ధ్యానాతీతా! నీకు నమస్కారములు.

**జగత్కర్త్రే నమస్తుభ్యం జగద్వర్త్రే చ వై నమః ।**
**జగత్పాలన సంసక్త చిత్తాయ చిత్స్వరూపిణే ॥**

ఓ జగత్కర్తా! జగత్‌హర్తా! నీకు ప్రణామములు. జగత్తును పాలించడంలోనే సదా నిమగ్నమయి ఉండే నీకు మా ప్రణామాలు. ఓ చిత్స్వరూపా! నీకు మా ప్రనామములు.

**ఏవం స్తుత్వాదు దేవేశః ప్రసన్నోஉభూద్దయా పరః ।**
**ఉవాచ వచనం దేవా స్సర్వ దుఃఖ నివారణామ్ ॥**

ఈ ప్రకారం దేవతలందరు మహావిష్ణువును స్తుతించగా, ఆ పరమాత్మ సంతుష్టుడై, ప్రసన్న దృక్కులతో, దేవతల దుఃఖ నివారణ ఉపాయాన్ని ఈ విధంగా తెలియజేశాడు.

**గచ్ఛధ్వం దేవదేవేశా నాకం శోకహరం పరమ్ ।**
**తం దుష్టం సకులం హన్మి వాతరూపం దురాసదమ్ ॥**

ఓ దేవదేవేశ! మీరంతా సుఖప్రదమైన, శోకరహితమైన స్వర్గలోకానికి వెళ్లిపోండి. నేను వాయురూపం (వాతరూపం)లో ఉన్న ఆ దురాత్ముడి వధ చేస్తాను.

**ఇత్యుక్త్వా తదాథ విష్ణు భక్తానా మార్తినాశనః ।**
**పాతాళాత్ గిరిరాజే వై ప్రాదుర్భూతో జగత్ప్రభుః ॥**

ఈ విధంగా దేవతలను స్వాంతన పరచిన మహావిష్ణువు, సర్వజనుల దుఃఖాలను హరించివేసే జగత్ప్రభువు విష్ణువు పాతాళలోకంలోని పర్వత సానువులపై ప్రాదుర్భవించారు.

**శేషశ్చతుర్బాహుః సలక్ష్మీకోఽపిసాయుధః ।**
**ఆజ్ఞాపయామాస తదాశేషం శతఫణాన్వితమ్ ॥**

శేషువును ఎల్లపుడు తలపై ధరించువాడు, చతుర్భుజుడు, సాయుధంగా, లక్ష్మీదేవి సహితంగా మహావిష్ణువు, శత సహస్ర ఫణి యుక్త శోభితుడైన శేషనాగుకు ఆజ్ఞయిచ్చారు.

**వాతం పిబ ఫణోద్భూతం సహస్ర వదనైస్తథా ।**
**ప్రాణాం స్తర్పయ నాగేశ యతస్త్వం పవనాశనః ॥**

ఓ నాగేశా! నీవు నీ సహస్రముఖాల ఫణితో, ఆ వాయువును మింగివేయి, ఆ తర్వాత నీ ప్రాణాలు తృప్తిపరచుకో, వాయురూపంలో ఉన్న దైత్యుని ప్రాణాలు నీవు తీసివేయి. ఎందుకంటే నువ్వు 'పవనాశనుడి'వి.

**ఏవం శ్రుత్వా భగవతో వచనమమృతోఽపమమ్ ।**
**ప్రాదుర్భయ చ తందైత్యం వాయురూం పపౌక్షణాత్ ॥**

ఈ విధంగా అమృతసమానమైన భగవంతుని వాక్కులను విన్న శేషనాగు అప్పటికపుడే ఉద్భవించి, ఆ దైత్యుని క్షణంలో పీల్చివేశాడు (అతని ప్రాణాల్ని హరించివేశాడు).

**పునర్వాతస్య శేషోవై ప్రాభవత్‌గిరి మస్తకే ।**
**పునశ్చ వసతిం చక్ర పరమ పావనే ॥**

ఆ తర్వాత శేషనాగు, ఆ పర్వత శిఖరంపై ఉద్భవించాడు. ఆ పరమ పవిత్ర పర్వత శిఖరాన్నే తన నివాస స్థానంగా మార్చుకున్నాడు.

**తదా ప్రభూతి దేవవానిర్విఘ్నా - తదా ।**
**పునః ప్రోవాచ భగవాన్ శేషం చ పవనాశనమ్ ॥**

అపుడు దేవతలందరూ, శ్రీమన్నారాయణునితో కూడి, శేషనాగుతో ఈ విధంగా చెప్పారు.

**అత్ర తిష్ఠ ఫణేంద్ర త్వంం భయం నాశయవాతజమ్ ।**
**తదా ప్రభూతి దేవేశి నాగోఽభూ చ్ఛేషసంజ్ఞకః ॥**

ఓ ఫణీంద్రా! నువ్వు ఇక్కడే నివసించు, మరియు వాయువు వల్ల ఉత్పన్నమయ్యే భయాలను తొలగించు. ఓ దేవీ! అప్పటినుండి "శేషనాగు' ఆ పర్వతంపై వాసముండడంతో, ఆ పర్వతానికి 'శేషనాగు' అనే నామం స్థిరమైనది. యోగి శ్రేష్టులు కూడా ఈ నాగును సుశ్రస్ పేరుతో అభివర్ణించారు.

**యత్ర స్నాత్వా శ్రమం యాతి సుఖేన మనుజః ప్రియే ।**
**అశ్రమేణ లభేల్లోకాన్ దేవానామపి సుందరి ॥**

ఓ ప్రియా! ఇక్కడ స్నానం చేసిన మనుజుడు శ్రమవిహీనుడై దేవలోకాన్ని, దైవత్వాన్ని పొందుతాడు.

**సుఖేనాత్ర ప్లుతో లోకాంస్తత స్సమాన్నాగో పిస్వశ్రమః ।**
**స్వశ్రమోపి బుధైః ప్రోక్తో నాగరాజోऽపి సుందరిః ॥**

ఇక్కడ నాగు సుఖపూర్వకంగా నివాసం ఉండి లోకాలను రక్షించసాగాడు. ఈ రక్షణ కార్యక్రమంలో శేషనాగుకు చాలా శ్రమ / కష్టం కలిగాయి. ఓ సుందరీ! అందువల్లనే విద్వాన్ పురుషులు అతనిని స్వాశ్రమ నాగరాజు అని పిలవడం జరిగింది.

**యస్మాత్సుఖేన లబ్ధం వై స్వాశ్రమ త్రిదివౌకసైః ।**
**అత్ర దర్శన మాత్రేణ ముచ్యతే పాపరాశికృత్ ॥**

ఈ శేషనాగు యొక్క కృత్యం వలన దైత్య సంహారం జరిగి, దేవతలకు స్వాశ్రమం లభించింది. అందువలనే ఇక్కడ కేవలం దర్శనమాత్రం చేతనే మనుష్యులకు, వారి-వారి పాపాలనుండి ముక్తి లభిస్తుంది.

**దర్శనాస్పర్శనా స్నానాద్ధానాద్వోమాజ్జపాత్తథా ।**
**స్వాధ్యాయ స్తుతి హ్యనంతం పుణ్యమాప్నుయాత్ ॥**

ఈ పర్వత దర్శనం వలన, స్పర్శ వల్ల, ఇక్కడ విధిపూర్వకంగా చేసే స్నాన, దాన, జప, తపాదుల వలన, స్వాధ్యాయస్తుతి వలన అనంత కోటి పుణ్యం లభిస్తుంది.

**కమలాపూజనాద్యత్ర స్థిరాం ప్రాప్నోతి వైగిరామ్ ।**
**స్మరణాదపి దేవేశి ముచ్యతే పాపసంచయైః ॥**

యిక్కడ కమలాలతో పూజిస్తే మంచి వాణి (వాక్) లభిస్తుంది. కేవలం స్మరణ మాత్రంచేత పాపాల నుండి విముక్తి కూడా లభిస్తుంది.

**బహునాత్ర కిముక్తేన నాగరాజస్య సుందరి ।**
**బ్రహ్మ హా ముచ్యతే సద్యః పానాద్దానజలస్యవై ॥**

ఓ సుందరీ! ఇక్కడ శేషనాగు యొక్క సద్యః ఫలాలు గురించి ఎంత వివరించినా సరిపోదు. ఇక్కడి జలాన్ని త్రాగడం వలన, ఇక్కడ దానం చేయడం వలన, బ్రహ్మ హత్యాది దోసాలనుండి కూడా నిముషంలో విముక్తులవవచ్చు.

**మహాగోణ సనామాన మారుహే -**
**యత్రా రోహణ మాత్రేణ నగచ్ఛేద్యమమందిరమ్ ॥**

ఇక్కడ 'మహాగోనస' అనే పేరుగల పర్వతాన్ని అదిరోహించడం వలన, కేవలం పాదం మోపినంత మాత్రాననే యమ మందిరానికి వెళ్లవలసిన ఆవశ్యకత లేదు.

**పేషోగిరిర్మయా దేవీశ్రుతః భగవదనుగ్రహాత్ ।**
**అధునాశ్రోతుమిచ్ఛామి తీర్థం వై వాయువర్జనమ్ ॥**
**కథం తత్క్షేత్రమిత్యాహుః పుణ్యం వై వాయు వర్జనమ్ ।**
**కిమర్థం మరికాతత్రక్రియతే ప్రస్తరైః శుభైః వదమే కృపయా శమ్భో తత్ర తీర్థంచ కింఫలమ్ ॥**

ఓ దేవా! నీ దయ వలన నేను పేషనామక గిరి విషయం విన్నాను. ఇప్పుడు వాయువర్జనమను తీర్థం విషయం వినాలనుకుంటున్నాను. ఆ వాయువర్జనమును ఎట్లు పుణ్యక్షేత్రమంటారు. అక్కడ ఎందుకు పవిత్రమైన రాళ్ళతో మీటికా నిర్మాణం జరిగింది. ఓ శంభో! దయతో నాకు ఆ తీర్థ ఫలమును వివరించండి.

**దేవైశ్చేపిష్టా న్దైత్యాం స్తుష్టతోయ నామ దానవః ।**
**శ్రుత్వా సమీరణో భూత్వా బబాధే దేవతా స్తదా ॥**

తుష్టయ నామక దైత్యుడు దేవతలను దైత్యుల విషయం తెలుసుకొని వాయు రూపంలో దేవతలను బాధించెను.

**వాయునా పరిభూతాశ్చ దేవాస్తే శరణం గతాః ।**
**దేవదేవం దేవదేవం తుష్టువుః పరయాగిరా ॥**

ఆ దైత్యుని హింస హింస భరించలేక దేవతలందరు కలసి మహాదేవుని చెంతకు వెళ్లి శరణు కోరి ఈ విధంగా స్తుతించారు.

**ఇతి శ్రీ దక్షిణా పార్శ్వోప తీర్థసంగ్రహే సశ్రమ నాగరాజ**
**మహాగోణసనామ మహిమా పటలః**

తెలుసుకొని 'సమీరణ' అనే పేరుతో దేవతలను పీడించనారంభించాడు.

**దేవా ఊచుః - దేవతలు చెప్పారు**

**నమో దేవాధిదేవాయ శర్వాయ శంభవే భువే ।**
**ఆది మధ్యాంత శూన్యాయ పరాయ ప్రభవే నమః ॥**

దేవాధిదేవా! శర్వా! శంభుదేవా! స్వయంభూ! నీకు మా ప్రణామాలు. ఆదిమధ్యాంతములు శూన్యంగా కల నిరంజన, నిర్గుణ స్వరూపా! నీకు మా నమస్కారములు.

**నమో భైరవ రూపాయ భీమాయ భయనాశినే ।**
**భయానకాయ దేవాయ ముంజ మేఖలినేనమః ॥**

ఓ భైరవరూపా, భీమా! భయాన్ని నాశనం చేయువాడా, నీకు నమస్కారం. భయానక, దేవ, పుర్రెను మాలగా ధరించువాడా, నీకు నమస్కారములు.

**నమోఽమృత రూపాయ మృత్యుమత్యు వినాశినే ।**
**కళానిధి ర్విభూషాయ కాలరూపాయతే నమః ॥**

మృత్యు-మృత్యు నాశనాయ, మూర్త స్వరూపా, కళానిధి విభూషా, కాలరూపా నీకు నమస్కారము.

**శాంతాయ శ్వేతదేహాయ శాంతి వాహాయతే నమః ।**
**అమరేశాయ దేవాయ భూయో భూయో నమో నమః ॥**

ఓం శాత స్వరూపా, శ్వేత వర్ణ దేహాయ, శాంతి వహించిన వాడా, నీకు నమస్కారం. ఓ అమరేశా, దేవా, నీకు మళ్లీ-మళ్లీ నమస్కారం.

**ఇతి శ్రేత్వా నుతిం ప్రీత్యా కృతాం పరమ దైవతై ।**
**జగాద భగవాఞ్ఛమ్భుర్దైవాన్పరమయాముదా ॥**

ఈ విధంగా దేవతల ద్వారా పరమ ప్రీతికరంగా చేయబడిన స్తుతిని విన్న భగవాన్ శంభు, అత్యంత ప్రసన్నతతో, ఆదరంగా దేవతలకిట్లు చెప్పెను.

**శ్రీ భగవానువాచ - శ్రీ భగవాన్ చెప్పెను**

**శ్రుతం మయా పూర్వమేవ బాధన దానవస్యచ ।**
**అత్రైవ మఠికాం కృత్వా తిష్ఠధ్వమవిశంకమా ॥**

ఇంతకు ముందే దైత్యుని అకృత్యాలను నేను విని ఉన్నాను. యిక్కడే మీరు కొంతకాలం నివసించండి. మీరు ఎటువంటి శంకను పెట్టుకోకుండా నిశ్చింతగా ఉండండి.

**మఠికాసు చ దేవేశా కురూధ్వం వాయు వర్జనమ్ ॥**

ఓ దేవీ! ఆ తర్వాత దేవతలంతా అక్కడే రాళ్లతో 'మఠికా' తయారు చేసి, వారంతా అక్కడ సుఖనివాసం ఉండసాగారు.

**ఇత్థం కృత్వా తతోదేవా మఠికాస్తత్రప్రస్తరైః ।**
**స్థితాస్తత్రైవ దేవేశి మఠికాసు సుఖాన్వితాః ॥**
**వాయుః శశాస సుమహన్ దైత్యః పరమదారుణః ।**
**దర్శయామాస తదుగ్రం రూపం దైత్యంపురందరః ॥**

అపుడు ఒకరోజున, ఇంద్రుడు, వాయు మొదలైన వారంతా దైత్యుల మహోగ్రరూపాన్ని కనుగొన్నారు.

**దృష్ట్వా దైత్య ముగ్రరూపమింద్రో వజ్రం సమాదధౌ ।**
**అహనద్దానవం దేవస్తత్రైవ వాయువర్జనే ॥**

ఆ దైత్యుని ఉగ్రరూపం చూసిన యింద్రుడు తనవజ్రా యుధాన్ని చేకొని అక్కడికక్కడే 'వాయు వర్జన' అనే దైత్యుని సంహరించాడు.

**వాయువర్జన నామఖ్యాం తీర్థం భూతం సురార్చితే ।**
**అనంతం పుణ్య మాప్నోతి వాయు వర్జన దర్శనాత్ ॥**

ఓ సురార్చితా! ఆ ప్రదేశమే వాయువర్జన తీర్థంగా ప్రఖ్యాతి పొందింది. వాయు వర్జన తీర్థం దర్శించినంత మాత్రాన కోటిపుణ్యఫలం కలుగుతుంది.

**మహాపాతక యుక్తో వాయుక్తోవా చోపపాతకైః ।**
**ముచ్యతే పాతకాద్ఘోర దృష్ట్వా వైవాయుర్జనమ్ ॥**

మహాపాపాలు, ఉపపాతకాలు చేసిన మనుజుడు ఈ స్థలాన్ని దర్శించినంత మాత్రాన, ఆ ఘోరపాపాలు అన్నింటినుండి విముక్తిని పొందుతాడు.

**వాయువర్జన దేశే చ స్నాత్వా మీత్వా చ సుందరి ।**
**నరో నలిప్యతే పాపై మహాపాతక జైరపి ॥**

ఓ సుందరీ! వాయువర్జన ప్రదేశంలో స్నానం చేసి, ఆ జలాన్ని గ్రహించడం (తాగడం) వలన మనుష్యులు, మహాపాతకాలు వలన ఉత్పన్నమయ్యే పాపాలనుండి విముక్తిలవుతారు.

**స్నానం కృత్వా చ దత్వా చ తిలాన్నపి సుందరి ।**
**అనంతే ఫలమాప్నోతి పుణ్యేవై వాయువర్జనే ॥**

ఓ సుందరీ! పుణ్యప్రదమైన వాయువర్జన తీర్థంలో స్నానంచేసి, తిలదానం చేసిన మనుషులు పుణ్యఫలం పొందుతారు.

**వాయువర్జన దేశేతు కృత్వాశ్రాద్ధమతింద్రతః ।**
**పితరస్తృప్తి మాయాన్తి శతకల్పం నసంశయః ॥**

వాయువర్జన క్షేత్రంలో ఎవరైతే పితృదేవతలకు శ్రాద్ధ, తర్పణ కర్మలు నిర్వహిస్తారో, వారి పితృదేవతలు శతకల్పాలు పర్యంతం సంతృప్తితో ఉంటారు – దీంట్లో ఎటువంటి సందేహం లేదు.

**మఠికాంయేన కుర్వంతి తత్రైవ వాయువర్జనే ।**
**దారుణం నరకం మాంతి శతకల్ప నసంశయః ॥**

ఈ వాయువర్జన ప్రదేశంలో ఎవరైతే 'మఠిక' నిర్మాణం చేయరో వారు శతకల్పాలు దారుణ నరకాన్ని పొందుతారు. ఇందులో ఎటువంటి సందేశమం లేదు.

**కృత్వాతు మఠికాం దేవి....**

ఓ దేవీ! రాతి నిర్మాణం చేసి విధిపూర్వకంగా పూజచేయాలి. దక్షిణ తాంబూలాదులు సమర్పించిన, దేవతలు సంతుష్టి చెందుతారు.

**కృత్వైవం పాతకీ నాస్తి జ్మనాంతర శతైరపి ॥**

ఈ విధంగా చేయడం వందల కొలది జన్మలు లభించినా పాపం కలగదు – పాపులు కాలేరు.

**యోన కుర్యాన్మహాదేవి స్నానం దానం జపం హవిః ।**
**సయాతి నరకం ఘోరం తత్తీర్థం నిష్ఫలం ఫలం ॥**

ఓ మహాదేవి! ఎవరైతే స్నానం, దానం, జపం, హోమం చేయరో, వారు ఘోర నరకానికి పోతారు. వారి తీర్థయాత్ర నిష్ఫలం అవుతుంది.

ఇతితే కథితం దేవి తీర్థం వైవాయువర్జనం ।
శ్రుత్వా పఠిత్వా ముచ్చేత్ మహాపాతక పంజరాత్ ॥

ఓ దేవి! ఈ ప్రకారంగా వాయువర్జన తీర్థ మహాత్మ్యమును నీకు వివరించాను. ఇది వినడం వలన, చదవడం వలన మనుష్యులు మహాపాతకాల నుండి విముక్తులవుతారు.

### శ్రీ దేవ్యువాచ - శ్రీదేవి చెప్పారు

**వద సత్యం మహాదేవ శుష్కం చైవ సరోవరమ్ ।**
**హేతునా కేన దేవేశ శుష్కభూతం మహత్సరః ॥**

ఓ మహాదేవా! ఎండిపోయిన సరోవరం గురించిన విషయం తెలియచేయండి. ఈ మహా సరోవరం ఎందుకు ఎండిపోయింది.

## శ్రీ భైరవ్యువాచ - శ్రీ భైరవులు చెప్పారు

**శ్రుణు సుశ్రోణి వీక్ష్యేఽహం శుష్కీభూతం సరోవరమ్ ।**
**యేన విజ్ఞాన మాత్రేణ నరోముచ్యేత పాతకాత్ ॥**

ఓ సుశ్రోణి (మంచిగా వింటున్నదానా) ఎండిపోయిన సరోవరం గురించి నీకు వివరిస్తాను, విను. ఈ విషయం గురించి తెలుసుకున్నంత మాత్రాన మనుష్యులు మహా పాపాల నుండి విముక్తులగుతారు.

**హతశేషాంసి రక్షాంసి తిరోభూతాని వైహృదే ।**
**సుమాయమా జల చరాన్ ఘోర .... ॥**

సంహరింపబడగా మిగిలిన రాక్షసులు ఈ సరోవరంలో దాగి ఉన్నారు.

**చిరకాలేన తే తత్ర పున ....**
**కోర్వంతి మునిసంధానాం విఘ్ననాశ్చైర సమాతతః ॥**

ఆ రాక్షసులు మళ్లీ చాలాకాలంగా దేవతలను హింసించారు. మునుల యజ్ఞాలు, ఋషులు తపస్సు భంగం చేశారు. యజ్ఞవాటికలు పాడుచేసి విఘాతం కలిగించారు.

**ఏకదా తత్రతో దేవి స్వేచ్ఛయా హ్యాగతౌ తదా ।**
**వీక్ష్య ప్రవాధితాన్దేవాన రాక్షసైః పరమేశ్వరౌ ॥**
**మునీన్పరమ కారుణ్యద్దేవీ దేవమువాచ ... హ ॥**

ఒకసారి సార్వతి పరమేశ్వరులు, ఆ ప్రదేశంలో విహారం చేస్తూ అక్కడకు విచ్చేశారు. దేవతల వలన బాధింపబడుతున్న రాక్షసులను, మునులను చూసి హృదయం ద్రవించగా, కరుణా మూర్తి పార్వతీ దేవి శివునితో ఇట్లు చెప్పారు.

**దయాళో పరమేశ్యాన పశ్యైతాన్మునిసత్తమాన్ ।**
**విఘ్నితాన్ రాక్షసాఘైఇఛ్చ పీపితాన్నపి శఙ్కర ॥**

ఓ దయాళూ! పరమేశ్వరా! శంకరా! రాక్షసుల వలన పీడింపబడుతున్న, విఘ్నాలు పొందుతున్న ఈ మునిశ్రేష్ఠులను చూడండి. వాళ్ల బాధలు చూడండి.

**శృత్వాదేవివచః సోఽపి దేవాన్ తాన్ ఋషిసత్తమాన్ ।**
**వీక్ష విఘ్నేఽకృతా న్దైత్యైర్తిర్హ్ణ ఙ్కార మకరోత్తదా ॥**

దేవి వాక్యాలు విని పరమేశ్వరుడు కూడా, దుఃఖితులైన మునిశ్రేష్ఠులను చూసి హుంకారం చేశాడు.

**హుంకారేణ హుత్వాదైత్యాః మగ్నా స్తే సరోవరే ।**
**మగ్నాన్ దృష్ట్వాతతో దేవీ శశాపసర ఉత్తమమ్ ॥**

శివుని హుంకారంతో మరొక్కసారి రాక్షసులందరు ఆ సరోవరంలో దాక్కున్నారు. దాగిన వారిని చూసి దేవి ఉత్తమ సరస్సును శపించెను.

**మునిర్విఘ్నకరాన్య ... దైత్యదానవాన్**
**శుష్కోభవ**

ఓ సరోవరనూ! దేవతలు – మునిశ్రేష్ఠులకు విఘ్నాలు కలిగించే దైత్యరాక్షసులను నీవు ఆశ్రయమిచ్చి ఉన్నావు. నీవు దైత్య–దానవులకు రక్షణ యిస్తున్నావు. అందుకని నీవు ఎండిపోవాలని శాపం యిస్తున్నాను. బీటలువారి, నీరు మొత్తం యింకిపోవుగాక! నీవు శుష్కించి పోవుగాక!

**ఇతి శప్తం సురో దివ్యం సద్యః శుష్క మభూత్కిల ।**
**శుష్కే భూతాత్తు సరసో నిర్గతం రక్షసాం గణాన్ ॥**
**నాశయామాస సుగుణైః పాశ ముద్గరపాణిభిః ।**
**తదా ప్రభూతి దేవేవి నష్టం శుష్కం సరోభవత్ ॥**

ఈ విధంగా దేవీమాత సరోవరానికి శాపం యివ్వగా మరుక్షణం ఆ సరోవరంలో నీరంతా యింకిపోయింది. నీరింకిపోయిన ఆ సరోవరం నుండి రాక్షసులు బైటకి రావడంతో, సుందరమైన ప్రమథగణాలు పాశాలు, ముద్గరాలు తీసుకొని రాక్షస సంహారం చేశారు. ఓ దేవీ! అప్పటి నుండి ఈ సరోవరం ఎండిపోయింది.

**వదసత్యం మహాదేవ పుణ్యాం పంచతరంగిణీమ్ ।**
**యాం దృష్ట్వా ముక్తి మా ప్నోతి జన్మాంతర భవైరఘైః ॥**

ఓ మహాదేవా! పుణ్య పంచతరంగిణి విషయంలో సత్యం చెప్పండి, దాని వలన మనుష్యులకు జన్మాంతర పాపాల నుండి విముక్తి లభిస్తుంది.

**పుణ్య మక్షయ్య మాప్నోతి యమమేధాదికం ప్రయే ।**
**పురాతాండవలగ్నస్య నృత్య మానస్య ధూర్జటేః ।**
**కపదః శిథిలీ భూతః పంచధా చ సురేశ్వరీ ॥**

హే ప్రియే! ఒకానొక సమయంలో శివుడు తాండవనృత్యం చేస్తుండగా, ఆయన జటాజూటం విడివడి, 5 ధారలుగా విడిపోయింది.

**తతోవై పంచధా దేవీ ప్రాదుర్భూతా కపర్ధతః ।**
**గంగా భగవతీ దేవీ మహాపాతక నాశినీ ॥**

ఆ తరువాత మహాపాపాలను నష్టపరచే / నాశనంచేసే విధంగా భగవతి గంగామాత అయిదు రకాలుగా ఆవిర్భవించింది.

**యా పంచధా మహేశాని కపర్దాత్ పంచధాభవత్ ।**
**సైన ప్రోక్తా పురావిద్భిర్నదీ పంచతరంగిణీ ॥**

ఓ మహేశాని! ఐదు భాగాలుగా విడిపోయిన గంగానది, కపర్థి యొక్క పదాలనుండి మరల పంచభాగాలుగా విడిపోయింది. పురాతన తత్త్వవేత్తలు / వేదవిదులు ఆ పంచభాగాలనే "పంచతరణి"గా పిలుస్తారు.

**నద్యాం పంచతరంగిణ్యాం, స్నానం కుర్వాద తింద్రతః ।**
**ముచ్యతే పాతకే ఘోరై బ్రహ్మహత్యాది కోటిభిః ॥**

ఇంద్రియాల కతీతంగా ఎవరైతే పంచతరంగిణిలో స్నానం చేస్తారో, వారు కోట్ల-కోట్ల బ్రహ్మహత్యా పాతకాల నుండి విముక్తులవుతారు.

**గోఘ్నః కృతఘ్నో దేవేశి భ్రూణాహా గురుతల్పమ్ ।**
**స్నాత్వా దత్వా చ విధివత్సద్యో ముచ్చేత సుందరీ ॥**

ఓ దేవదేవీ! గోహత్య చేసిన వాడు, కృతఘ్నుడు, భ్రూణహత్య చేసినవారు, గురువు యొక్క శయ్యపై నిదురించిన వారు, విధిపూర్వకంగా ఈ పంచతరణిలో స్నాన, దానాదులు నిర్వహించడం వలన వాటన్నింటినుండి మరుక్షణమే ముక్తులవుతారు.

**కురుక్షేత్రే ప్రయాగేచ గంగా యాం నైమిషే౽థవా ।**
**స్నాత్వా దత్వాచ విధివద్యత్ఫలం లభతే నరః ॥**

కురుక్షేత్రం, ప్రయాగ, గంగాతీరం, నైమిశారణ్య ప్రాంతంలో విధిపూర్వకంగా స్నానం చేసి, దానం సమర్పించిన మనుష్యులకు ఏ ఫలం లభిస్తుందో...

**తత్ఫలం సమవాప్నోతి స్నాత్వా పంచతరంగిణీమ్ ।**

ఆ ఫలాన్నే పంచతరంగిణిలో స్నానం చేయడంవలన పొందుతారు.

**శ్రాద్ధం చవిధినాం కుర్యాత్పిండనమథాపి వా ।**
**పితర స్తస్యతృప్యన్తి శత కల్పం నసంశయః ॥**

ఎవరైతే విధిపూర్వకంగా శ్రాద్ధ మరియు పిండదానం చేస్తారో, వారి యొక్క పితరులు శతకల్పాలు తృప్తి కలిగి ఉంటారు. అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు.

**గాం హిరణ్యం సువాసశ్చ క్షేమం చందనమేవచ ।**
**కుంకుమాగరు కర్పూరం మృగనాభింపీశ్వరి ।**
**యో దదాతి ద్విజేంద్రాయ సశైవం లోకమాప్నుయాత్ ॥**

ఏ ద్విజేంద్రుడు అయిఏత ఆవు, స్వర్ణం, సురందరమైన వస్త్రాలు, పట్టు వస్త్రాలు, కేసరి అగరు కర్పూరం, మృగనాభి నుండి తీసిన చందనం మొదలైనవి ఈ ప్రాంతంలో దానం యిస్తారో వారు శివలోకానికి చేరుతారు.

**మహా పాతక యుక్తో వాయుక్తోవాహ్యుపపాతకైః ।**
**సద్యః ప్రముచ్యతే జంతుః స్నాత్నా పంచతరంగిణీమ్ ॥**

ఏ ప్రాణి అయితే మహాపాతకాలు / ఉపపాతకాలు చేసి అపవిత్రుడవుతారో, అతను ఈ పంచతరంగిణిలో స్నానం చేసిన మరుక్షణం, ఆ పాతకాల వల్ల వచ్చే పాపం నుండి ముక్తి పొంది తీరడంలో ఎటువంటి సందేహం లేదు.

**ఆరూహేద్రత్న శిఖరతతోడా మరుకంశ్రయేత్ ।**

ఆ తర్వాత రత్న శిఖరం ఎక్కి అక్కడ డామరుకుని సేవించాలి.

**దృష్ట్వా డామరకం తత్ర శిలాభూతం మహాగణం ।**
**పుణ్యమాప్నోతి మనుజో అశ్వమేధాయాధియాగజమ్ ॥**

శిలారూపంలో ఉన్న 'ధామరక మహాగణం' యొక్క కేవల దర్శనం మాత్రాన, మనుష్యుడు అశ్వమేధాది యజ్ఞాలు ఆచరించిన ఫలం పొందుతాడు.

**మహా పాతక యుక్తోవా యుక్తోవా భ్రూణహాదిభిః ।**
**పుణ్యం డామరకం దృష్ట్వా ముచ్యతే పాప కోటిభిః ॥**

భ్రూణహత్యతో కూడిన మహాపాపాది కార్యాలు సలిపిన ప్రాణి, పుణ్యమైన డామరక ప్రాంతాన్ని దర్శించినంత మాత్రాననే, వాటన్నింటి నుండి ముక్తుడవుతాడు.

### శ్రీ దేవ్యువాచ - శ్రీదేవి చెప్పెను

**కోఽ_సౌ డామరకో దేవ భవతా కథితస్తుయః ।**
**గణః కథం శివీభూతో వవ సత్యం మహేశ్వర ॥**

ఓ దేవా! నీవు చెప్పిన డామరక ఎవరు? ఆ గణము శిలగా ఎట్లయ్యెను? సత్యం తెలుపుము.

### శ్రీ భైరవ ఉవాచ - శ్రీ భైరవులు చెప్పారు

**శ్రుణు వక్ష్యే మహేశాని చరితం డామరసంభవమ్ ।**
**ఏన కర్మ విపాకేన శిలీభూతో గణేశ్వరః ॥**

ఓ మహేశాని! వినండి డామరునికి సంబంధించన కథను నేను మీకు వివరిస్తాను. ఏ కర్మ విపాకం వలన ఆయన శిలగామారడో మీకు సవివరంగా చెబుతాను.

**యచ్ఛ్రుత్వా ముచ్యతే జంతుర్విఘ్నసంఘై రనేకశః ॥**

ఏదైతే వినడం వలన మనుష్యులకు అనేక విఘ్న సమూహాలు తొలగిపోతాయో.

**పరానర్తనశీలస్య ధూర్జటేః సంధ్యయోర్ద్వయోః ।**
**షణముఖం క్రీడమానస్య సంధ్యకాలో భవత్ప్రియే ॥**

ఓ ప్రియే! పూర్వం ఒకరోజు రెండు సంధికాలాల్లో తాండవ నృత్యం చేయడంలో నిమగ్నమై ఉండే మహాదేవుడు స్కంద కుమారుడితో ఆడుకుంటూ ఉండగానే, సంధ్యా సమయం ఆసన్నమయింది.

**సంధ్యాతివాదనాత్తస్య చింతా మనసి చా భవత్ ।**
**చింత మానస్య నస్త్వైవం దేవీ పృష్ఠవతీ ముహుః ॥**

సంధాకాలాత్రికమణం వలన అతనికి మనస్సులో చింత కలిగింది. అతని చింతను చూచి దేవి యిల్లా ప్రశ్నించింది.

**కిమిదం చింతాసే దేవ కా చింతా భగవస్తవ ।**
**వదసత్యం మహాదేవ మనో మేశర్మనాశ్నుతే ॥**

ఓ దేవా! మీరు ఏం ఆలోచిస్తున్నారు? హే భగవాన్! ఏం చింత కలిగింది మీకు? ఓ మహాదేవా! సత్యం చెప్పండి. నా మనస్సు పరిపరి విధాల పోతున్నది.

**ఇతి శ్రుత్వా వచో దేవ్యాః ప్రియయాః పరమేశ్వరః ।**
**ప్రావద్ధ భగవాన్దేవీం సంధ్యాకాలోత్య గాన్మమమ ॥**

తమ ప్రియతమ దేవి చెప్పిన మాటలు విని మహాశివుడు, నా సంధ్యా సమయం పూర్తి అయిపోయింది. నిత్య నైమిత్తిక కార్యం నేను చేయవలసింది చేయకుండానే సమయం పూర్తయింది. ఈ సంధ్యా సమయం యిలా పూర్తవడం వలన నా మనస్సుకి చింత కలిగింది. దేవాది దువుడు చెప్పిన ఈ సమాధానానికి మహాదేవి ఇట్లు చెప్పింది.

**అయం మహాగణోదేవడమరుం గుహ్య తిష్ఠత్ ।**
**సంధ్యాయా వేదనార్ధ చ చిరకాలం మహేశ్వర ॥**

ఓ మహేశ్వరా! ఓ దేవా! సంధ్యా సమయంలో ఈ మహాగణాలు చాలా సేపు డమరువును మ్రోగిస్తూ ఉండిపోయారు.

**ఇతి శ్రుత్వా వచో దేవ్యాస్తథేధ్యకృత్వా మహేశ్వరః ।**
**హాసయన్షణ్ముఖం తత్ర పునర్దేవ్యా సహ్ృపత్ ॥**

దేవా యొక్క ఈ మాటలు విని 'తథాస్తు' అని చెప్పి మహాదేవుడు, స్కంద కుమారుని నవ్విస్తూ తిరిగి దేవితో మాటలలో నిమగ్నమయ్యాడు.

**తదా ప్రభూతి దేవేశి మహాడమరుకో గణాః ।**
**తస్మై సంధ్య వేదనార్ధ భవస్య సురపూజితే ॥**

ఓ దేవి! సురపూజితే! అప్పటి నుండి మహాగణ డమరువుని తీసుఒకిన సంధ్యాసమయంలో నిలబడుతున్నారు.

**సంధ్యాకాల పునస్తత్ర వ్యయత్య గాచ్ఛకపర్ధినః ।**
**విమృశ్య సంధ్యాలోపంస దేవదేవో భనః స్వయమ్ ।**
**కృద్ధః శశాప గిరిజే మహాడమరుక గణామ్ ॥**

మళ్లీ మాటలలో మరొక్కసారి శివుని సంధ్యాసమయం గతించి పోయింది. సంధ్య పూర్తయి పోవడంతో కోపించిన శివుడు క్రోధంచెంది, హే గిరిజే! మహా డమరుక గణానికి యిదే శాపం యిస్తున్నాను.

**యస్మా...**
**మమ....**

నిద్రావేశం వలన నా సంధ్యా సమయం పూర్తయిపోయింది. అందువల్ల డమరువు చిరకాలం పాటు శిలలా మారిపోవును గాక!

**ఇతి శప్త్వా గణం తత్ర దేవదేవే హరః స్వకమ్ ।**
**తస్థౌ ధ్యాన స్థితో దేవి చిరం తత్ర మహేశ్వరః ॥**

ఓ దేవి! ఈ విధంగా మహాగణుకు శాపంబిచ్చిన మహాశివుడు చిరకాలం ధ్యానంలో ఉండిపోయారు.

**తథా ప్రభూతి దేవేశి మహా డమరుకో గణాః ।**
**దృషద్రూపే భవత్తత్ర రత్న పర్వత మూర్ధని ॥**

ఓ దేవి! అప్పటి నుండి మహా డమరుక గణం ఇక్కడ రత్న పర్వత శిఖరంపై శిలారూపంగా మారిపోయింది.

**యః కశ్చిన్మానవో లోకే గణం డామరుకం శ్రేయేత్ ।**
**గుయాతి బ్రహ్మణో లోక మితి సత్యం వదామితే ॥**

సంసారంలో / ఈ జగతిలో ఎవరైనా సరే దమరుకగణ ఆశ్రమాన్ని పొందితే, వారు బ్రహ్మలోకంలోకి వెడతారు. నేను సత్యం చెబుతున్నాను.

**యః కశ్చిదపి చేశాతి పుణ్యగర్భ గంహంశ్రయేత్ ।**
**గర్భస్థ ముచ్చతే .... సత్యేన తేశపే ॥**

ఓ ఈశానీ! ఎవరైనాసరే పుణ్యప్రదమైన గర్భగృహ ఆశ్రయాన్ని పొందుతారో వారు గర్భం నుండి ముక్తి పొందుతారు. ఇది సత్యం మరియు సత్య వచనం.

## శ్రీదేవ్యువాచ - శ్రీదేవి చెప్పారు

**గర్భద్వారాన్నిస్సరతియః కశ్చిన్మానవః ప్రియే ।**
**కింఫలం సయాతి శివమాలోకం నపునః స్తన్యపో భవేత్ ॥**

ఓ ప్రియా! గర్భ ద్వారం నుండి ఎవరైతే వస్తారో ఆ మనుష్యునికి శివలోకం ప్రాప్తిస్తుంది. అతను తిరిగి స్తనాల పాలు తాగడు – అనగా అతనికి పునర్జన్మ లేదు.

**యః కశ్చిదపి చేశాని భూణహాగురుతల్పగః ।**
**మాతృహా పితృహా చాపి సురాపో భాతృహాపిచ ।**
**సయాతి పరమందివ్యం పదం సదాశివం ప్రియే ॥**

ఓ ఈశాని! ఎవరైతే భ్రూణహత్యలు చేస్తారో, గురువు శయ్యపై ఎవరు నిద్రిస్తారో, మాతృవధ చేసినవారు, పితృవధ చేసినవారు, భ్రాతృహత్య చేసినవారు, మద్యపానం చేసేవారు, ఇటువంటి వారందరూ కూడా పరమదివ్య పదమైన శివస్థానాన్ని పొందుతారు.

**మహా పాపవనం ఛేత్తుం ప్రసభిమిచ్ఛసే ప్రియే ।**
**తదాశ్రయస్య దేవేశ గర్భాగార వినిస్సృతా ॥**

ఓ ప్రియా! మహా పాతక, ఉపపాతకాల నుండి, పాపాల నుండి, మహా పాపాల వనాన్ని బలవంతంగా నిరికి వేయదలచుకుంటే, అపుడు నువ్వు గర్భద్వారం బైటకి వచ్చి పరమేశ్వరుని ఆశ్రయించు.

**స్నాత్వా మరావతీం నామ్నీం నదీంపరమపావనీమ్ ।**
**భస్మాంగసితదేహా చ బహువస్త్ర వివర్జితా ॥**

**ప్రలవచ్చివ సంధానం దేహిమే పరమేశ్వర ।**

**తదా రోహేద్దపిరివరం త్యక్త్వా క్రోధాది విక్రియామ్ ॥**

పరమపవిత్రమైన 'అమరావతి' నామం కలిగిన నదిలో స్నానం చేసి, భస్మాన్ని ధరించిన అంగాలతో కూడిన తెల్లని శరీరధారి, అధికమైన వస్త్రాలు కాకుండా, కేవలం పరిమితమైన వస్త్రాలు ధరించేవాడా! ఓ పరమేశ్వరా! నాకు శివలోకం యొక్క మార్గాన్ని తెలియచేయి. ఈ విధంగా భావిస్తూ, అరిషడ్వర్గాలు జయించినవారు, కామక్రోధాదులు, తగ్గించుకొని ఈ పర్వతాన్ని అధిరోహించాలి.

**తదా ప్రణమ్య దేవేశం గృహస్థం హ్యమరేశ్వరమ్ ।**

**గోలో వ కుండజో వాపి యః కశ్చిదత్ర నిన్మతః ।**

**స భవేత్తు గణోదేవి చేతి సత్యేన తేశపే ॥**

గుణలో ఉన్న అమరేశ్వరుడు దేవేశునకు ప్రణామం కావించినప్పుడు గోళాకారం లేదా కుండజ ఆకారం ఏది వచ్చినా, ఓ దేవి! అదిగణం. ఇది సత్యవచనం అని శపథం చేసి చెబుతున్నాను.

**స్మారం స్మారం మహేశానం మహాత్మ్యముత్తమమ్ ।**

**తీర్థానాం చ విశేషేణ నివృత్తాస్మి భవార్ణవాత్ ॥**

తీర్థముల యొక్క ఉత్తమపుణ్యమును స్మరించి స్మరించి సంసార రూప సముద్రము నుంచి నివృత్తి చెందును.

*"ఇతి శ్రీ డామరక గర్భాగారనిఃసరణో నామపటలః"*

-x-x-x-x-

**ఇదానీం శ్రోతుమిచ్ఛామి హ్యమరేశం మహేశ్వరం ।**
**కథం స హ్య మిరేశాఖ్యో గుహాసోఽ_ప్య భవత్కిల**

**నదీ చ పరమా దివ్యా కథం సాః అమరావతీ ।**
**తత్సంగమస్య మహాత్మ్యం వదమే ప్రియకామ్యమా ॥**

ఆ అమరావతి పరమ దివ్య నదిగా ఎలా మారింది? ఆ సంగమ మహాత్మ్యమును ప్రేమతో నాకు తెలియజేయండి.

**సాధు సాధు మహాభాగే ప్రశ్నమేతత్సుదుర్లభమ్ ।**
**కృతం త్వయా పూజితయా జనానాం హితకార్యయా ॥**

ఓ మహా భాగా! సరి. సరి. ఈ దుర్లభమైన ప్రశ్నను నీవు ఎందుకు వేశావో నాకర్థమయింది. మానవుల యొక్క హితాన్ని కాంక్షిస్తూ నీవు ఈ ప్రశ్న వేశావు.

**శ్రుణు వక్ష్యే మహాతీర్థం అమరేశస్యసుందరి ।**
**యచ్ఛ్రుత్వాపి ప్రముచ్చేత్ మహా పాతక కోటిభిః ॥**

ఓ సుందరీ! అమరేశ మహాతీర్థం గురించి వివరిస్తాను వినండి. ఈ కథాసారం విన్న ప్రతి ఒక్కరు కోట్లాది పాపాలనుండి విముక్తులవుతారు.

**సదా సదా సీత్తతో నైవనాసీత్కించిన సుందరి ।**
**నియతి రభవత్త స్మాత్పరమాచ్చ పరాత్పరః ॥**

ఓ సుందరీ! ఎల్లవేళలా సత్యం ఉంది. ఈ సత్యానికావల ఏమీ లేదు. అందువల్లనే పరమం మరియు పర నుండి నియతి ఆవిర్భవించింది.

**నియతే రహ ముత్పన్న ఇతి శుశ్రుమ సుందరి ॥**

ఓ సుందరీ! నియతి నుండి నేను పుట్టానని విన్నాను.

**అహోమే పర్వ భగవత్సర్వం దేవాః సవాసవాః ।**
**ఋషయః పితరశ్చాపి గంధర్వోరగ రాక్షసాః ॥**

**యక్ష భూత గణాశ్చాపి కూష్మాండా భైరవాదయః ।**
**మనుష్యా జంబుకాః క్రూరా దైత్యదానవ పుంగవా ॥**

**ఏతే చాన్యే చ బహవ ఉత్పన్నా నియతేఃస్వయమ్ ।**
**చతుర్దశ విధోభూత సర్గః ప్రాదురాభత్కిల ॥**

ఇంద్రుడు సహితంగా సర్వదేవతలు, ఋషులు, పితరులు, గంధర్వులు, ఉరగులు, రాక్షసులు, యక్షులు, భూతములు మరియు గణములు, కూష్మాండులు, భైరవాది మనుష్యులు, జంబుకాలు, క్రూరదైత్య దానవ పుంగవులు – వీరు మరియు ఇతరులు నియతి నయమంగా, స్వయంగా ఉద్భవించారు. 14 రకాల భూతసృష్టి ఉత్పన్నమయింది.

**మృత్యుస్తాన్న గ్రసేత్సర్వా న్దేవా నపి సవాసవాన్ ।**
**దేవాస్తేమృత్యునా గ్రస్తా వ్యాకులా హ్యభవన్ప్రియే ॥**
**సమేత్య శరణం జగ్ముః శరణ్యం పరమేశ్వరమ్ ॥।**
**తుష్టువుః పరమప్రీత్యా శఙ్కరం తమనాశనమ్ ॥॥**

ఇంద్ర సహితంగా దేవతలందరికి మృత్యువు పట్టి పీడించారు. ఓ ప్రియా! మృత్యువు వలన పీడింపబడుతున్న దేవతలందరూ ఒక్కటై, శరణాగతి వత్సలుడైన పరమశివుని శరణు వేడారు. అజ్ఞానాంధకారాన్ని తొలగించే పరమశివుడు – శంకరుని, పరమప్రీతితో స్తుతి చేయడం ఆరంభించారు.

**శ్రీదేవా ఊచుః - దేవతలు చెప్పారు**

**ఓం నమః శివాయ దేవాయ విష్ణవే ప్రభవిష్ణవే ।**
**నమశ్చిచ్చంద్రకోద్‌బోధ ప్రకాశా నందరూపిణే ॥**

**పరమార్య దశాస్థాయ స్థాణవే విశ్వభావనే ।**
**నమశ్చిత్యాయ చిన్మాయ చితిజ్ఞాయ చిదర్థినే ॥**

శివదేవ – విష్ణు– ప్రభవిష్ణువుకు నమస్కారం. చిత్–చందికోద్భోధ ప్రకాశానందస్వరూపా! నీకు నమస్కారం. పరమార్ధ దశాస్థ స్థాణు విశ్వభాను, చిత్య, చిన్మ, చితిజ్ఞ మరియు చిదర్థి నీకు నమస్కారం.

**విశ్వద్రవ్య శితాశేష స్వాంతమోహయ శుభవే ।**
**విమర్శినే విధిజ్ఞాయ ముక్తిరూపాయ తే నమః ॥**

ఓ విశ్వద్రవ్య శితాశేషస్వాంత మోహస్వరూపాయ శంభు, విమర్శి, ముక్తి రూపా నీకు నమస్కారం.

**విశేషజ్ఞాయ దేవాయ జయవిశ్వోపకారిణే ।**
**విశ్వరూపాయ దేవాయ విశ్వవాసాయతే నమః ॥**

**నిషేధజ్ఞాయ దేవాయ తత్వరూపాయతే నమః ।**
**నమస్తే సర్వ మృగ్యయాయ సూక్ష్మమార్గార్ధదర్శినే ॥**

ఓ విశ్వా!విశేషజ్ఞా, జయ విశ్వ ఉపకారా! (విశ్వానికి ఉపకారం కలిగించేవాడా), విశ్వరూపా! దేవా! విశ్వవాసా! నీకు నమస్కారం. నిశేధజ్ఞ! దేవా! తత్వస్వరూపా! నీకు నమస్కారం. సర్వమృగ్యరూపా! సూక్ష్మమార్గార్ధదర్శి! నీకు నమస్కారం.

**నమో నియతి రూపాయ తత్త్వరూపాయతే నమః ।**
**మహత్తత్త్వాయ దేవాయ సూక్ష్మ తత్త్వాయతే నమః ॥**

**నమోఽమృతాయ దేవాయ నమోఽమృతస్వరూపిణే ।**
**మృత్యుంజయాయ దేవాయ భూయో భూయో నమో నమః ॥**

నియతి రూపా! తత్త్వరూపా! నీకు నమస్కారం. తత్త్వంలోని మహత్తు తెలిసిన వాడా! దేవా! సూక్ష్మ తత్త్వరూపా! నీకు నమస్కారం. అమృతదేవులకు నమస్కారం, అమృత స్వరూపులకు నమస్కారం. మృత్యుంజయ దేవులకు మరీ మరీ నమస్కారం.

**ఇతి శ్రుత్వాతుదేవానాం స్తుతి పరమపావనీమ్ ।**
**హరో గంభీరమా వాచా దేవాంస్థాన్ ప్రత్యువాచహా ॥**

ఈ విధంగా దేవతల యొక్క ప్రీతికరమైన స్తుతివిని గంభీరమైన కంఠంతో మహాదేవుడు యిట్లు చెప్పారు.

**కిమర్థ వూగతా యూయమాకులాం సురసత్తమాః ।**
**కథమధ్యం యతః సర్వమదీయంమయివర్తతే ॥**

ఓ దేవశ్రేష్ఠులారా! మీరందరూ ఎందుకోసమై వ్యాకులపడుతున్నారు? నాకు అంతా వివరంగా చెప్పండి.

**ఇతితస్య మహేశస్య శ్రుత్వాదేవాః సవాసవాః ।**
**ప్రత్యూచుస్తం హరం మృత్యుర్గసతీతి బలాద్ధినః ॥**

ఈ విధమైన మహాదేవుని వచనాలు విని ఇంద్రుని సహితంగా సకల దేవతలు చెప్పారు. మృత్యువు మమ్మల్ని బలవంతంగా పట్టిపీడిస్తోంది.

**యతః స మృత్యుర్నశ్యయేన్నో ననేవేచ్చ బలేన హి ।**
**తత్కురుష్వ మహాదేవ భక్తానా మార్తినాశన ॥**

మీరు సత్వరం ఉపాయం చెప్పండి. దానివలన అమృత్యు నష్టమైపోవాలి. బలవంతంగా మమ్మల్ని పట్టి హింసించరాదు. భక్తుల యొక్క పీడలను హరించివేసే ఓ మహాదేవా! ఆ విధంగా చేయండి.

**శ్రుత్వా దేవవచః సౌమ్యం మహేశః ప్రత్యువాచ తాన్ ।**
**మృత్యూపాయం కరిష్యామి సహధ్వం క్షణముత్తమాః ॥**

దేవతల యొక్క సౌమ్య వచనాలను విని మహాదేవుడు వారికి యిట్లు తెలయచేశారు. మృత్యువు విషయంలో ఉపాయంగా ఒక కార్యం చేయబోతున్నాను. కొద్ది సమయం సహించి ఉండండి.

**గృహీత్వా శిరస్తత్ర హరిశ్చంద్ర కలాంస్వయమ్ ।**
**సంపీడ్య దేవాన్న వదన్మృత్యు భేషజ పీడనాత్ ॥**

**యా నిస్సృతా చైవ తథా ధారా పారమికా ప్రియే ।**
**సైవ భూతా నదేపుణ్యా నామ్నావైః అమరావతీ ॥**

అపుడు మహాదేవుడు స్వయంగా

**యే బిందవ శ్చయుతా దేవి శరీరేమృతబిందవః ।**
**తే భస్మ రూపతాం ప్రాప్యచ్యుతా శ్చే శాంతాంగతాః ॥**

ఓ దేవీ! ఏ బిందువులు అయితే పడ్డాయో అవి శరీరంలో అమృత బిందువులుగా మారి, భస్మ రూపాన్ని పొంది, మమాదేవునిగా రూపొందాయి.

**ప్రేమ్ణాతేషాం మహాదేవి శివోపిద్రవతామగాత్ ।**
**తే దృష్ట్వాతు శివం తత్ర ద్రవీ భూతం మహేశ్వరి ॥**

ఓ మహాదేవి! వారి ప్రేమతో శివుడు కూడా ద్రవించిపోయారు. ఓ మహేశ్వరీ! వారు అక్కడ ద్రవీభూతమైన శివుని చూచి.

**తుష్టువు వాగ్భిః ప్రణేముశ్చ ముహుర్ముహుః ।**

వారు తమ గళాలతో మళ్లీ-మళ్లీ స్తుతిగానాలు చేస్తూ, మహాదేవునికి ప్రణమిల్లారు.

**స పునర్దశయా పూస దేవానాంమితకామ్యయా ।**
**రసోపిశానతాం ప్రాప్య లింగరూపో భవత్కిం ॥**

దేవతలందరికి మితము చేయాలనే ఉద్దేశ్యంతో పరమశివుడు మరల వారికి దర్శనమిచ్చారు. ద్రవపదార్థం కూడా మమాదేవరూపం పొంది, లింగరూప ధారణ చేసింది.

**లింగ రూపం హర వోక్ష్య ద్రవీభూతం మహేశ్వరి ।**
**పునః పునః ప్రణేముస్తే భవంకారుణికంపరం ॥**

ఓ మహేశ్వరీ! ద్రవీభూతుడై, లింగరూపధారియైన పరమేశ్వరుని చూచి వారంతా స్వామియొక్క పరమదయా తత్వాన్ని గమనించి మరల-మరల నమస్కారం చేయనారంభించారు.

**దేవాన్నుతి పరాదృష్ట్యా ప్రోవాచ సురసత్తమః ।**
**హరః పరమయావాచా శ్రుణుత్వం దేవసత్తమాః ॥**

నిరాటంకంగా స్తుతి / స్తోత్రవాక్యాలు పలుకుతున్న దేవతలను చూసి మహాదేవుడు యిట్లు పలికార - ఓ దేవశ్రేష్టులారా!

**యస్మాద్ భవద్భిర్భిదృష్టం మే ప్రేమలింగం దరీగృహే ।**
**తస్మాన్న్మృత్యుర్మష్మానవే యధత్తే మదనుగ్రహాత్ ॥**

ఏ విధంగా అయితే మీరు యిక్కడ నా ప్రేమ లింగరూపాన్ని చూశారో, ఆ దర్శంన వలననే మీకు నా అనుగ్రహం వలన, మృత్యుపీడ ఉండదు.

**ఇహైవహ్యమరా భూత్వా గచ్ఛధ్వం శివసాయుజ్యం ॥**

ఇక్కడే ఉండి అమరులై, శివసాయుజ్యాన్ని పొందండి.

**ఇతః ప్రభూతి మే లింగః అమరేశాఖ్యముత్తమమ్ పుణ్యం పరమకం ।**
**నుత్వా చ దరలున తత్ర లిఙ్గ తదమరేశ్వరమ్**
**దేవాః ప్రదక్షిణే కృత్వ స్వం స్వ మాలయమాయమః ॥**

అపుడు దేవతలందరు అక్కడ ఆవిర్భవించిన అమరేశ్వర లింగానికి దండప్రణామములు చేసి, ప్రదక్షిణలు చేసి, వారి-వారి గృహాలకు వెళ్లినారు.

**శ్రీ భగవానువాచ - శ్రీభగవానుడు చెప్పారు**

**ఇతి దత్వావరం దేవాన్నమరేశో మహేశ్వరి ।**
**తదా ప్రభృతి లీనో భూద్గిరి వర్యంతరే హరః ॥**

ఓ మహేశ్వరీ! ఈ విధంగా అమరేశ మహాదేవుడు దేవతలకు వరాలిచ్చి, అప్పటినుండి పర్వతం మొదటి భాగంలో అంతర్ధానమయిపోయారు.

**అమాం సోమకలాం గుహ్యదేవానాం హితకామ్యయా ।**
**మృత్యునాశం చకారాశు తస్మాద్దైః అమరేశ్వరః ॥**

అమావాస్య రోజు చంద్ర కళలు (క్షీణ చంద్రుడు) స్వీకరించి, దేవతల మనోభీష్టం మేరకు, అతి శీఘ్రంగా మృత్యువును నశింపజేశాడు. అందుకనే ఈయన పేరు అమరేశ్వరుడిగా ప్రసిద్ధి చెందింది.

**మృత్యు హోనా యతో దేవి చేశ్వరేణ కృతాసురాః ।**
**తతః ప్రోక్తం పురావిద్భిర్ అమరేశ్వర సంజకమ్ ॥**

ఓ దేవీ! ఈశ్వరుడు దేవతలందరిని మృత్యుహీనులుగా మార్చివేశాడు. అందువలన, పురాణేతిహాస కర్తలు, తత్త్వవిధులు ఈయనను 'అమరేశ్వరుడి'గా పిలువనారంభించారు.

**భవరోగం చ గుహ్యోతి భక్తా యాం చేశ్వరః స్వయమ్ ।**
**యద్దర్శనాతః ప్రోక్తం అమరేశ్వరాఖ్య ముత్తమమ్ ॥**

ఈశ్వరుడు స్వయంగా భక్తులభవరోగాలను గ్రహించివేశాడు, హరించివేశాడు. ఆయన దర్శనం మాత్రంచేత, రోగాలన్నీ నాశం పొందుతాయి. అందువల్లనే ఈ ప్రదేశం అమరేశ్వరంగా ప్రసిద్ధి చెందింది.

**అమాం ప్రభూతి పర్ణాంతం కలాందుహ్యోతిచేశ్వరః ।**
**తతః ప్రోక్తశ్చ తత్త్వజ్ఞ మైగవాన్నమరేశ్వరః ॥**

అమావాస్య నుండి పూర్ణిమ వరకు ఈవ్వరుడే అన్ని పాపాలు హరించివేస్తాడు కావున ఇక్కడ ఈయన పేరు అమరేశ్వరుడిగా తత్త్వజ్ఞులు అభివర్ణించారు.

**............... జరామరణనాశనం**
**మోక్ష ఐశ్వర్యప్రద ........... సంజ్ఞాక్రమం**

వృద్ధాప్యం మరియు మృత్యువును నాశనం చేసేవాడు, మోక్ష ఐశ్వర్యాలు ప్రసాదించేవాడు, అందువల్లనే ఈయన 'అమరుడు' అని పిలువబడ్డాడు.

**ఇంద్రం రసమయం లింగం మహాప్రేమసమృద్భవమ్ ।**
**శామరస్య ప్రదం దేవి తవ స్నేహాత్ప్రకాశితమ్ ॥**

ఓ దేవీ! మహా / అఖండ ప్రేమతో సామరస్యాన్ని కురిపించే ఈ రసమయ లింగం నీ ప్రేమతో మరింత ప్రకాశిస్తోంది.

**యాత్రాం కృత్వా తుదేవేశి....**
**భస్మవ నాలిప్య .........**

ఓ దేవేశి! అమర్‌నాథ్ యాత్ర చేసి, అక్కడి తీర్థంలో స్నానం చేసి శరీర అంగాలకు భస్మలేపనం చేసుకొన్న మనుష్యుడు మోక్షం పొందుతాడు.

**కృత్వా....**

ఓ దేవీ! తాండవం చేసిన శివుడు

**యస్సవాసా గుహస్థ పశ్యేల్లిఙ్గముత్తమమ్ ।**
**సయాతి నకరం ఘోరం యావిదిన్ద్రాశ్చతుర్దశ ॥**

గుహలో కొలువై ఉన్న అమరేశ్వరుని ఎవరైతే చూస్తారో (వస్త్రాలు ధరించి) వారు ఘోరమైన నరకంలో 14 ఇంద్రకాలాలపాటు ఉంటారు.

**యఃపశ్యేద్భస్మహీనాంగో రసలింగం సనాతనమ్ ।**
**స కుష్ఠీ చ భవేద్దేవి జంతుర్జన్మని జన్మని ॥**

శరీరంగాలకు భస్మ లేపనం లేకుండా ఎవరైతే రసలింగం చూస్తారో, ఓ దేవి! ఆ ప్రాణి జన్మ-జన్మాంతరాల వరకు కుష్ఠువాడైపోతాడు.

**యాత్రామకృత్వా యోదేవి పశ్యేద్దై అమరేశ్వరమ్ ।**
**సయాతి దారుణాన్ ఘోరా న్నరకాన్నేకవింశతమ్ ॥**

ఓ దేవీ! ఎవరైతే యాత్రచేయకుండా, అమరేశ్వరుని దర్శిస్తారో వారు 21 సం॥లపాటు దారుణ, ఘోర నరకం పాలవుతారు.

**యోఽకృత్వా తాండవందేవి పశ్యేద్ గిరి గుహాంతరే ।**
**రసలింగం తీర్థద్రోహి భవతీర న సంశయః ॥**

ఓ దేవీ! ఎవరైతే తాండవ నృత్యంచేయకుండా, గిరిగృహంలో రసలింగ దర్శనం చేస్తారో. వారు తీర్థద్రోహితో సమానం. యిందులో ఎటువంటి సందేహం లేదు.

**యోపూజ్య ప్రతియాత్యేవ నరోమరగుహాంతరమ్ ।**
**చతురాశీతిలక్షాణి నరకాలి ప్రయాతివై ॥**

పూజ చేయకుండా ఏమనుజుడైతే అమరగుణలో ప్రవేశిస్తాడో, 84లక్షల నరకాల్ని పొందుతాడు.

**యో దత్వా పునరాయతి అమరేశ గుహాంతరాత్ ।**
**సయాతి నరకం ఘోరం దారుణం కాలసూత్రకమ్ ॥**

ఎవరైతే దానధర్మాలు ఏమీ చేయకుండా అమరేశ గుహ దగ్గరకు వస్తారో, వారు 'కాలసూత్రం' అనే ఘోర, దారుణ నరకాన్ని పొందుతారు.

**భ్రూణాహా గురు తల్పీ చ సురాపీ స్వర్ణహారకః ।**
**ఏతద్దృష్ట్వా మహేశాన మమరేశ్వర సంజ్ఞకమ్ ।**
**ముచ్యంతే తక్షనాత్ద్దేవి మహాపాతకినోపిచ ॥**

భ్రూణ హత్యలు చేసినవాడు, గురు శయ్యపై నిద్రించేవాడు, సురాపానం చేయువాడు, స్వర్ణం దొంగిలించువాడు, అమరేశ్వరం అనబడే ఈ లింగం / స్థలం దర్శించినంత మాత్రానే మహాపాపాలననుండి విముక్తి పొందుతాడు.

**గోమాంస భక్షోమధుపః సురేజ్య త్యాగిప్రియే వత్సహా బాలహాపి ।**
**గర్భఘాతి శవకృప్తాతకృచ్చ సద్యో ముచ్చేద్రీక్ష్యమాం లింగరూపమ్ ।**

**మహాక్రోధీ లోభమోహాభిభూతః స్వర్ణస్తే యోపరజా యాభిగామీ ।**
**ఛిద్రపేక్షీ సాధునిందారతశ్చ దంభాచారీ అనృతవా గల్పవృద్ధిః ॥**

ఓ ప్రియా! గోమాంసం తినువారు, మధుపానం చేయువారు, సురేజ్య త్యాగి, వత్సహ, బాలహ, గర్భఘాతి, శవకృత్, పాతకృత్, మహాక్రోధి, లోభమోహభిభూత, స్వర్ణస్థేఈ, పరజాయాభిగామి, ఛిద్రపేక్షీ, సాధునిందారత్, దంభాచారి, మిద్యావాది, అల్పబుద్ధి – వీరందరూ అమరేశ లింగరూపంలో ఉన్న నను చూచి, నా దర్శనం పొందిన మరుక్షణం పైన వర్ణించబడిన సర్వపాపాలనుండి విముక్తులగుతున్నారు.

**దృష్ట్వా దేవమమరే శాస్వరూపం ద్రవీ భూతం పర్వత ।**
**ముచ్చేత్తస్సమాతృపాప సంధాశ్చదేవి సత్యం సత్యం నానృతం తే వదామి ।**
**చాంద్రాయణ మహా కృచ్ఛై శతైమాంతరునైశ్చయత్ ।**
**ఫలం ప్రాప్నోతి యోద్దేవి తన్ప్రాప్రోన్నేయస్య దర్శనాత్ ॥**

ఓ దేవీ! ద్రవీభూత అమరేశస్య రూప దేవుని దర్శనం తర్వాత, ఆయా పాప సమూహాల నుండి ముక్తుడు అవుతాడు. ఇందులో ఎటవంటి సందేహం లేదు. ఇది సత్య వచనం. వందలకొలది చాంద్రాయణ మహాకృచ్ఛ యాగాల వలన కలిగే ఫలం కేవలం ఈ అమరేశ దర్శనంతోనే ప్రాప్తిస్తుంది.

**కురుక్షేత్రే, ప్రయాగే చ నైమిషే కురుజాంగలే ।**
**గవాం కోటి సహస్రస్య పంప్రదత్తంయ యత్ఫలమ్ ।**
**తత్ఫలం సమవాప్నోతి హ్యమరేశస్య దర్శనాత్ ॥**

కురుక్షేత్రం, ప్రయాగ, నైమిషం మరియు కురుజాంగలలో కోట్ల, వేల కొలది ఆవుల్ని దానం యివ్వడం వలన ఏ ఫలం లభిస్తుందో అది ఈ అమరేశ లింగదర్శన మాత్రంతో సాధ్యపడుతుంది.

**సుసూక్ష్మ శ్వేత......**
**కర్పూరై స్వర్ణ పుష్పైశ్చ .....**
**పూజయిత్వామరేశాఖ్యం లింగ దివ్యం సుధామయమ్ ।**
**స ఏవ రుద్రో భవతి న పునః స్తన్యపి భవేత్ ॥**

సూక్ష్మ, శ్వేత వస్త్రాలతో, మృగీకుంకుమ మరియు చందనంతో, కర్పూరం మరియు స్వర్ణ పుష్పాలతో, వెండితో ఓ మహేశ్వరీ! ఎవరైతే ఈ లింగాన్ని పూజిస్తారో వారు స్వయంగా రుద్రుడే అవుతారు, వారు తిరిగి స్తన్యం తాగరు – వారికి పునర్జన్మ ఉండనే ఉండదు.

**నారీ వా పురుషో వాపి పూజయే లింగముత్తమమ్ ।**
**సయాతి శివసాయుజ్యం యత్రగత్వానశోచతి ॥**

అమరేశ మహాలింగ దర్శనం చేసి, కలాస్పర్శచేసిన వారెవైనా సరే, ఓ వరాననే! క్షణంలో అమరత్వాన్ని పొందుతారు. యిది సత్యం, సత్యం.

**పీత్వా హ్యమరధారాంతు పతితాంతు గృహాంతరే ।**
**యోపి యాతి శివస్థానం యత్ర నాస్తి కృతాకృతే ॥**

గుహమధ్యలో ఉండే ధారలోని జలం త్రాగినవారు కూడా అమరత్వాన్ని పొందుతారు. శివసాయుజ్యాన్ని పొందుతారు. యిందులో కృతం-అకృతం ఏమీ లేదు.

**దృష్టం హ్యమరనాథస్య పదం యశ్చవ్రజేద గృహాత్ ।**
**పదే పదేశ్వరూధానాం యజ్ఞానాం లభతే ఫలమ్ ॥**

ఎవరైతే అమరనాథ యాత్రకు బయలుదేరి, అమరేశలింగ దర్శనానికై యింటి నుండి బైలుదేరతారో, వారు అడుగడుగునా అశ్వమేథయాగం చేసిన ఫలాన్ని పొందుతూ ఉంటారు.

**కపోతాంస్తు గణంస్త్వా దృష్ట్వాన్యాన్నాండజాన్నరః ।**
**స ఏవ రుద్రో భవతి జయేతి ప్రవదన్ముహుః ॥**

అక్కడ మనుష్యులు పావురాలను, గజాలను, అండజాలు (పక్షులను) చూసి 'జయ'కారం ఎవరైతేచేస్తారో వారు రుద్రరూపం పొందుతారు.

## శ్రీదేవ్యువాచ - శ్రీదేవి చెప్పారు

**కపోతా కేమరనా గణాస్తత్ర కథం కృతస్థితాః ప్రభో ।**
**వదమేకృపయా శంభో లోకానాం హితకామ్యయా ॥**

ఓ ప్రభో! పావురాలు ఎవరు? ఆ గణాలు అక్కడ ఎందుకు, ఎలా ఉన్నాయి? ఓ శంభో! కృప ఉంచి లోకహితాన్ని కోరుతూ ఈ కథను సవిస్తారంగా నాకు తెలియజేయండి.

## శ్రీ భగవానువాచ - శ్రీభగవానుడు చెప్పారు

**శ్రుణు సుశ్రోణి వక్ష్యామి కపోతామే భవత్కిల ।**
**యచ్ఛ్రుత్వా సూచ్యతే జంతుర్జీవహత్యాదిపాపకాత్ ॥**

ఓ సుశ్రోణి! వినండి, పావురాలు గురించి తెలియచేస్తాను. యిది వినడం వలన ప్రాణికోటి జీవహత్య మొదలైన పాపాల నుండి విముక్తులవుతారు.

**యదాప్రభూతి దేవేశి మహాదామరుకోగణాః ।**
**తదా ప్రభూతి తత్రైవ స్థాపితాస్తో గణామయా ॥**

ఓ దేవీ! ఎప్పటి నుండి డామరుక గణాలున్నాయో అప్పటి నుండి నేను ఆ గణాలను అక్కడ స్థాపించాను.

**తాండవా వేదనార్థంచ సంధ్యాకాలస్య సుందరి ।**
**ఏకదా నృత్య మానస్య సంధ్యాయాం చైవధూర్జటేః ।**
**స్పర్ధయా కురు కుర్విత్యూ చుస్తతస్తేஉమరవిందంతే ॥**

ఓ సుందరీ! సంధ్యాకాల సమయంలో శివుడు తాండవ నృత్యం చేస్తున్నపుడు, మహాదేవుడు స్పర్ధతో 'చెయ్యి-చెయ్యి' అని చెప్పారు.

**పరస్పరం స్పర్ధ యాత్ర శబ్దంకుర్వితి చక్రిరే ।**
**తతః కృద్ధో మహేశానో గణాంత శపదో జసా ॥**

సాస్పరిక స్పర్ధ వలన ఎక్కడైతే 'కరో-కరో' (చెయ్యి-చెయ్యి) అనే శబ్దాన్ని పరమశివుడు విని క్రోధితుడై, మహాదేవుడు క్రోధితుడై ఓజ పూర్వక గణాలకు శాపమిచ్చాడు.

**యస్మాత్ కురుశబ్దం కుర్వాణః స్పర్ధయాముహుః ।**
**తస్మాత్ కురు శబ్దం కుర్వాణః స్థ చిరంగణాః ॥**

ఎవరితోనైతే స్పర్ధ వలన 'కురు-కురు' అనే పదాన్ని మళ్లీ-మళ్లీ ఉపయోగించారో, ఓ గణాల్లారా! మీరు అచిరకాలం కురు-కురు అనే శబ్దం చేస్తూనే ఉంటారు.

**కపోత రూపా తీర్థోస్మిన్విఘ్నసంఘాపహారిణా ॥**

ఈ తీర్థంలో విఘ్న సమూహాల్ని నాశనం చేసి కపోతరూపంలో ఉండండి.

**ఇత్థం శప్తాస్తతో దేవి హరేణ పరమాత్మనా ।**
**కృత్వా కపోత రూపాంస్తాం తీర్థ విఘ్నాపహారిణా ॥**

ఓ దేవీ! ఆ తరువాత మహాదేవుని తీర్థంలో విఘ్నాలు దూరం చేసే విధంగా, ఆ గణాలు పావురరూపంలో మారిపోయి, ఈ విధంగా అక్కడే ఉండిపోయాయి.

**యోదృష్ట్వాతు గుహాంతస్తాన్ కపోతాన్ గగనాత్ప్రియే ।**
**అవారూహేద్ గిరేస్థర స్తస్మాతీర్థద్రోహిస్మృతో బుధైః ॥**

ఓ ప్రియే! ఎవరైతే గుహ మధ్యలో ఉండే ఆ పావురాల జంటలను చూడకుండానే ఆ ప్రదేశం నుండి వెనుదిరిగి వస్తారో, వారిని విద్వాంసులు తీర్థ ద్రోహులుగా అభివర్ణించారు.

**తస్మాత్తత్ర దర్శనీయాః కపోతా గణసత్తమాః ।**
**మహాపాప హరాః ప్రోక్తాః యాత్రిభిః పారమార్థికైః ॥**

యిక్కడ తప్పనిసరిగా గణశ్రేష్ఠులైన పావురాలను ప్రతి ఒక్కరూ దర్శించితీరాలి. పారమార్థికులైన యాత్రికులు వీటి దర్శనాన్ని మహాపాపాల్ని నష్టపరచేవాటిగా అభివర్ణించారు.

**స్నాతా దృష్టా శ్రుతాచాపి స్పృష్టా దేవి సమంతతః ।**
**అమరైశ్వర్యతాం యాతి తతః ప్రోక్తామరావతీ ॥**

ఓ దేవీ! తీర్థంలో స్నానం చేయడం మరియు ఈ కథ వినడం వలన, దర్శనం చేయడం వలన, స్పర్శ చేయడం వలన, నాలుగు వేపుల నుండి అమరైశ్వర్యం లభిస్తుంది. అందువల్లనే యిది 'అమరావతి'గా పిలువబడుతుంది.

**అమరావత్యాం నరః స్నాత్వా సద్యోముచ్చేత సంకటాత్ ।**

అమరావతిలో నరుడు స్నానం చేసి సంకటమోచనుడవుతాడు.

**కలికల్మష ఘోరనాశనం రసలింగం సముదేరితం ప్రియే ।**
**పశుపాశవినాశకారక మమరేశ్వర నామకంపరమ్ ॥**

ఓ ప్రియే! కలియుగంలో ఘోరపాపనాశనం చేయువాడు, పశుపాశాన్ని కూడా నష్టపరిచేవానిగా, ఈ పరమ అమరేవ్వర నామక రసలింగంగా చెప్పబడింది.

**యః కరోతి మహాపూజాం స్వధాలింగస్య సుందరి ।**
**సయాతి శివసాయుజ్యమితి సత్యం వదామితే ॥**

ఓ సుందరీ! ఎవరైతే స్వధాలింగం యొక్క మహాపూజ చేస్తారో వారు శివసాయుజ్యం పొందుతారు. నేను నీకు చెప్పే ఈ విషయం సత్యం.

**సిద్ధిలింగమిదం దేవి బుద్ధి లింగమిదంప్రియే ।**
**శుద్ధి లింగమిదం ప్రోక్తం వృద్ధి లింగమిదంపరమ్ ॥**

ఓ దేవీ! ఈ లింగ సిద్ధి లింగం, ఇది బుద్ధి లింగం, ఈ లింగాన్ని శుద్ధి లింగం మరియు పరమవృద్ధి లింగంగా కూడా అభివర్ణించబడింది.

**ఇదం పుంసవనం లింగం మహత్తేజోభివర్ధనం ।**
**కన్యాప్రదం పావనం చ పరమం యోగదం కలౌ ॥**

ఈ పుంసవ్యలింగం మహా తేజస్సును పెంపొందించేది. కన్యాప్రదం, పావనం మరియు కలియుగంలో పరమయోగ కారకంగా పిలవబడుతున్నది.

**వినా ధ్యానం వినా దానం వినా యోగం యదీచ్ఛసి ।**
**తదా శ్రయస్వ దేవేశి లింగ మమరసంజ్ఞకమ్ ॥**

హే దేవి! ధ్యానం, దానం మరియు యోగం నువ్వు పొందాలనుకుంటే ఈ అమరలింగం యొక్క ఆశ్రయం పొందు.

**శరీరం యౌవనం ద్రవ్యం దారాన్ పుత్రాన్ గృహంతధా ।**
**చంచలం సర్వతో జ్ఞాత్వా అమరేశం సమాశ్రయేత్ ॥**

శరీరం, యవ్వనం, ద్రవ్యం, స్త్రీ, పుత్రులు, యిల్లు వీటన్నింటిని అన్ని రకాలుగా చంచలంగా భావించి, అమరేశుని ఆశ్రయం పొందు.

**యావన్న గ్రసతే మృత్యుర్యావన్నేంద్రియ విప్లవః ।**
**యా వద్దేహే జరావ్యాధిః శీయంతే జగదంబికే ।**
**తవ దేవామరేశాఖ్యం లింగం రసమయప్రియే ॥**

ఎప్పటి వరకు మృత్యువు కబళించదో, ఎప్పటి వరకైతే యింద్రియ విప్లవం జరగదో, అప్పటి వరకే అమరేశ నామక లింగం ఉంటుంది.

**అలోక్యే యాని తీర్థాని స్థానాని జగదంబికే ।**
**అమరేశాఖ్య లింగస్య సములింగ నకుత్రచిత్ ॥**

ఓ జగదంబికే । మూడులోకాల్లో ఏ తీర్థాలు, స్థానాలు ఉన్నాయో, వాటన్నింటిలో అమరేశ లింగానికి సమమైన రసమయ లింగం మరొకటి లేదు. ఉండబోదు.

**అమరేశ సమంలింగం దివ్య భూమ్యంతరిక్షగమ్ ।**
**మహాపాపహరం దేవి సద్యఃకల్మషనాశనమ్ ॥**

ఓ దేవీ! అమరేశలింగాన్ని సమానంగా మహాపాపాల నుండి విముక్తి కలిగించేది, క్షణంలో పాపాల నుండి కలిగిన నష్టం పోగొట్టేది ఈ భూమ్యాకాశాలలో ఎక్కడా లేదు.

**భూయోః భూయః విముక్తేన నరఃపాతక వాన్కలౌ ।**
**అమరేశ సమా(శిత్య ముక్తి ఏవనసంశయః ॥**

మళ్లీ-మళ్లీ చెప్పడం వలన ఏం లాభం? కలియుగంలో పాపులైన మనుష్యులు అమరేశుని ఆశ్రయం పొంది పాపాలనుండి ముక్తులవుతున్నారనడంలో ఏ సందేహం లేదు.

**ఇత్యం మహాత్మ్యమీశాని పుణ్యం అమరనాథగమ్ ।**
**శ్రుత్వా పఠిత్వా ముచ్యేత బ్రహ్మ హత్యాది కోటిభిః ॥**

ఓ ఈశాని, ఈ విధమైన అమరనాథ కథను విన్నవారు, చదివినవారు కోట్ల బ్రహ్మహత్యాది పాపాలనుండి ముక్తులవుతారు.

**అపేయపాన్నాన్న ముచ్యేత తథా భక్షస్య భక్షణాత్ ।**
**బంధాత్ప్రముచ్యతే బద్ధో రోగాద్రోణీ ప్రముచ్యతే ॥**

త్రాగకూడని వస్తువు త్రాగడం, తినకూడని వస్తువు తినడం, బంధనంలో చిక్కుకున్న వ్యక్తులు / ప్రాణులు వీటన్నింటి నుండి ముక్తులవుతారు. రోగులు రోగాలనుండి ముక్తులవుతారు.

**ఇదం ప్రజననం సౌమ్య శ్రోతృణం పుష్టివర్ధనమ్ ।**
**పఠిత్వా పాఠయిత్వా వాముచ్యతే సర్వకిల్బిషాత్ ॥**

ఈ కథను వినడం వలన ధాతుపుష్టి పెరుగుతుంది. ఈ కథను చదవడం లేదా చదివించడం వలన అన్ని పాపాలనుండి విముక్తి లభిస్తుంది.

**ఆయుష్ప్రదం కాంతిదం చ కీర్తిదం జగదీశ్వరీ ।**
**ధనదం పపుత్రదం చాపి కన్యాప్రదముత్తమమ్ ॥**

ఓ జగదీశ్వరీ! ఆయువు, కాంతి, కీర్తి, ధనం, పుత్రులు మరియు అత్యుత్తమమైన కన్యను, ఈ కథలను విన్నవారికి, వినిపించేవారికి, చదివిన వారికి అందిస్తుంది.

**ఇత్యేషపటలో గుహ్యో గోపనీయః కలౌప్రియే ।**
**శ్రుతానుధ్యాతః పఠితో మహాపాతక హాకలౌ ॥**

ఓ ప్రియా! ఈ విధంగా ఈ కథ కలియుగంలో గుహ్యం మరియు గోప్యం. కలియుగంలో దీనిని వినడం వలన, చింతన చేయడం వలన, మహా పాపాల నుండి ముక్తి లభిస్తుంది.

**శ్రుత్వా శ్రుత్వా మహేశాన స్మారంస్మారమనుత్తమమ్ ।**
**పుణ్య మమర నాథస్య రసలింగస్య సంభవత్ ।**
**కృతార్ధాస్మి కృతార్ధాస్మి కృతార్ధాస్మి నశంశయః ॥**

ఓ మహేశ్వరా! పుణ్యప్రదం, అత్యుత్తమం అయిన అమరనాథ రసలింగం ఉత్పత్తి గురించి విని-విని, స్మరించి-స్మరించి నేను కృతార్ధను అయ్యాను-కృతార్ధను అయ్యాను-కృతార్ధను అయ్యాను. ఇందులో సంశయమేమీ లేదు.

**క్రీతాస్మి జగదేశ్యా తారితాస్మి భవార్ణవాత్ ।**
**జయ శంభో త్రినేత్రత్వం జయ భక్త కృపాంబుధే ॥**

ఓ జగదీశా! నేను మీ దాసిని. మీరు నన్ను సంసారం అనే సముద్రం నుండి తప్పించారు. ఓ త్రినేత్రా! శంభో! మీకు జయం కలుగుగాక! ఓ భక్త పరాంబుధే! మీకు జయం కలుగుగాక!

**జయ శివ జయేశ్యా త్రిపురాసురసూదన ।**
**జయ కపర్దిన్భగవం జయ శూల ధరాచ్యుత ॥**

ఓ శివా! మీకు జయం కలుగుగాక! ఓ ఈశాన! త్రిపురా! సురసూదన! మీకు జయం కలుగుగాక! ఓ కపర్దీ! ఓ భగవాన్! మీకు జయం కలుగుగాక! ఓ శూలధరా! అచ్యుతా! మీకు జయం కలుగుగాక!

**పినాకపాణే వరద జయాంధక మదర్దక ।**
**జయ భక్త జనోద్ధామ కామనావరదేశ్వర ॥**

ఓ పినాక పాణే! వరదా! అంధకాసురుని నాశనం చేసినవాడా! నీకు జయం కలుగుగాక! ఓ భక్తజనోద్ధారక! కామనావరదేశ్వర! నీకు జయం కలుగుగాక!

**సాధు పృష్టం త్వయాదేవియతో భక్తి స్తవానఘే ।**
**పుణ్యే చ అమరేశాఖ్యే తీర్థే పరమపావనే ॥**

ఓ అనఘే! ఓ దేవి! నీవు సరియైన ప్రశ్నవేసావు. ఎందుకంటే నీ యొక్క భక్తి పుణ్య ప్రదమైన, పరమ పవిత్రమైన అమరేశ్వరుని యందు నిబిడీకృతం అయివుంది.

**యతః స్వం దర్శయా మాస శ్రావణ్యాం చ హరః స్వయమ్ ।**
**తతశ్చ కథితా యాత్రా శ్రావణ్యాం పుణ్య దాయినీ ॥**

**శ్రావణి శుక్ల పక్షే యాత్రా శ్రావణ్యాంపుణ్యదాయినీ ।**
**శ్రావణి శుక్ల పక్షే తు యాత్రాం కృత్వా విధ్యాతః ॥**

**యః ప్రపశ్యే త్పూర్ణిమాయాం స్వధాలింగం సనాతనమ్ ।**
**యాతి శైవం పదం సోపి పశుపాశ వివర్జితః ॥**

మహాదేవుడు స్వయంగా శ్రావణమాసం పూర్ణిమరోజున దర్శనం యిచ్చినందువలన, శ్రావణయాత్రగా ఈ యాత్ర ప్రసిద్ధి చెందింది. ఎవరైతే శ్రావణశుక్ల పక్షంలో విధి పూర్వకంగా యాత్రచేసి, పూర్ణిమనాడు ఈ సనాతన స్వధాలింగం యొక్క దర్శనం చేస్తారో, వారు కూడా పశుపాశాలు, పాపాలనుండి ముక్తి పొందుతారు.

**యః ప్రశావణ్యాం మహాదేవి ప్రపశ్యేద్గిరిమధ్యమమ్ ।**
**లింగం అమరనాథరూప సగచ్ఛేచ్ఛివ సన్నిధౌ ॥**

ఓ మహాదేవీ! ఎవరైతే శ్రవణా నక్షత్రం రోజున గిరిమధ్యలో ఉన్న అమరనాథ లింగదర్శనం చేస్తారో వారు శివుని వద్దకు వెళతారు.

**స్పర్శనాద్దేవదేవస్య లింగస్య జగదీశ్వరీ ।**
**పాపపంచకనిర్ముక్తో యాతి శైవపరంపదమ్ ॥**

ఓ జగదీవ్వరీ! దేవాదిదేవ మహాదేవుని లింగం యొక్క స్పర్శ వలన పంచమహాపాతకాలనుండి ముక్తిపొంది శైవ పరమపదానికి చేరుకుంటారు.

**వారణాస్యాదశగుణం ప్రయాగాచ్ఛశతృస్మృతమ్ ।**
**సహస్ర గుణితం దేవి నైమిషాన్ త్కురు ।**
**పుణ్యఫలదం ప్రోక్తం మయాతవప్రియేచ్ఛయా ॥**

వారణాసి కంటే పది రెట్లు, ప్రయాగ కంటే 100 రెట్లు ఫలం యిక్కడ లభిస్తుంది. ఓ దేవీ! నైమిశం కంటే 1000 రెట్లు ఫలం ఈ ప్రదేశం, లింగం యిస్తాయి. ఈ తీర్థం గురించి, నీ కోరిక ప్రకారం వివరంగా చెప్పాను.

**దివ్య వర్ష సహస్రంతు లింగార్చుదప్రపూజనాత్ ।**
**సువర్ణ పుష్పయుక్తాభిః క్షోమై ర్వరపరంస్తుయత్ ।**
**తత్ఫలం సమవాప్నోతి రసలింగస్యదర్శనాత్ ॥**

సువర్ణ పుష్పాలు, ముక్తాలు, సుందరమైన పట్టువస్త్రాలు వీటితో లింగాన్ని 1000 సంవత్సరాలు పూజించడం వలన ఏ ఫలం లభిస్తుందో, అది రసలింగ దర్శనం వలన కలుగుతుంది.

**ఏకాహేన మహాదేవి మృగకర్పూరచందనాత్ ।**
**కర్పూర చందానశ్చాపి పూజయేద మరేశ్వరమ్ ॥**

ఓ మహాదేవీ! ఒక్క రోజైనా అమరేశ్వరుని పూజ ఎవరైతే మృగకర్పూరం మరియు చందనంతో చేస్తారో వారు.

**ఆప్నోతి చ మహాపుణ్య హ్యమరేశస్యపూజనాత్ ।**
**ముక్తాభిం స్వర్ణపుష్పైశ్చ రేప్యర్వా సురసుందరి ।**
**నరోముక్తి మవాప్నోతి సత్యం సత్యం వరాననే ॥**

వారు మహా పుణ్యాన్ని పొందుతారు. ముత్యాలు, స్వర్ణం, వెండితో అమరేశ్వరలింగాన్ని పూజించేవారు ముక్తిని పొందుతారనడంలో, ఓ వరాననే! ఎటువంటి సందేహం లేదు.

**ధూప దేపైశ్చ నైవేద్యః పుణ్యమాప్నోతి యాగజమ్ ॥**

అన్యమైన వివిధ ద్రవ్యాలతో, దూప, దీప, నైవేద్యాలతో ఎవరైతే ఈ లింగాన్ని పూజిస్తారో, వారికి యజ్ఞాలు చేయడం వలన లభించే పుణ్యం లభిస్తుంది.

**ఆరార్తికాం మహేశస్య ఘృతాభ్యక్తాంకరోతిమః ।**
**తిలతైలాభిషిక్తాం వా సయాతి పరమంపదమ్ ॥**

ఘృతంతో కానీ, లేక తైలంతో కూడిన అభిషేకం అనంతరం, ఎవరైతే ఈ లింగానికి మంగళహారతి సమర్పిస్తారో వారు పరమపదాన్ని పొందుతారు.

**ఘృత గుగ్గుల సంయుక్తాం ధూపమతి సుందరి ।**
**సర్వపాప వినిర్ముక్తో యాతి మహేశ్వరపదమ్ ॥**

ఓ సుందరీ! ఘృతంతో కూడిన ఆరతిని ఎవరైతే ఈ లింగానికి సమర్పిస్తారో వారు మహేశ్వర పదానికి చేరుకుంటారు.

**ప్రదక్షిణార్ధ యోదేవి యోదధ్యాన్మహేశ్వరీ ।**
**పదే పదే చ మేధానాం సహస్రం ప్రాప్నుమాన్నరః ॥**

ఓ దేవీ! ఎవరైతే ఈ లింగానికి సగం ప్రదక్షిణ చేస్తారో, వారు అలా చేసేటపుడు అడుగు-అడుగు వేయి అవ్వమేధయాగాల ఫలం పోందుతారు.

**యో దండవచ్ఛప్రణమేద్భూమౌ దేవ్యం అమరేశ్వరమ్ ।**
**తం బ్రహ్మ చ హరిశానపి పనముత ఇతి స్థితిః ॥**

ఓ వరాననే! ఇవన్నీ మళ్లీ-మళ్లీ చెప్పడం వలన ఏం లాభం! మనుష్య జన్మ దుర్లభమైనది. వృద్ధావస్థలో శరీరక యాతన గుర్తెరిగి, అంతా క్షణ భంగురమైనది, అనే విషయాలను స్మరించి, అమరేశ్వరుని ఆశ్రయించడం ఉత్తమమైనది.

**యద్యత్కరోతి తత్రస్థః పుణ్యమమర సన్నిధౌ ।**
**తత్తదక్షృతో యతి చేతిసత్యేనతేశపే ॥**

**తతోఽవరుహేచ్ఛైలాతుశ్రయేస్సంగమ ముత్తమమ్ ।**
**శ్రాద్ధం కృత్వా విదానేన తర్పయేత్పితృదేవతాః ॥**

ఆ తర్వాత పర్వతం నుండి దిగి, మళ్లీ పర్వతం నుండి దిగి ఉత్తమమైన సంగమం యొక్క ఆశ్రయం పొంది అక్కడ విధి పూర్వకంగా పితృదేవతలకు శ్రాద్ధం నిర్వహించి, పితరులకు, దేవతలకు తర్పణాలు వదలాలి.

**మోదంతి పితరస్తస్య నృత్యంతి చ సమంతతః ।**
**అధ కుర్వంతి దాయాదాః సంగమే శ్రాద్ధముత్తమమ్ ॥**

ఆ తర్వాత దాయాద సంగమం వద్ద శ్రాద్ధం ఉత్తమమైనదిగా గుర్తెరిగి, నిర్వహిస్తే పితరులు ప్రసన్నం అయి, నాలుగు దిక్కుల ఆనందంతో నృత్యం చేస్తారు.

**గయాపిండ ప్రదానైశ్చ శతకల్పం సురేశ్వరి ।**

**గచ్ఛంతి యాం తృప్తి మితః పితరః సురపూజితే ॥**

ఓ సురేశ్వరీ! సురపూజితే! గయలో పిండం వదలడం వలన పితరులు 100 కల్పాలు ఏ తృప్తి నయితే పొందుతారో...

**క్షీరఖండాదిభోజ్యైశ్చ బ్రాహ్మణానాంచ భోజనాత్ ।**

**తామాప్నువంతి దేవేశి సక్తు పిండాశ్చసంగమే ॥**

ఓ దేవీ! క్షీరఖండాది భక్ష్య పదార్థాలతో బ్రాహ్మణులకు యిక్కడ భోజనం, సంగమం వద్ద సుక్తు పిండం యివ్వడం వలన ఆ తృప్తిని పొందుతారు.
కురుక్షేత్ర ప్రయాగేచ మకరేపి దివాకరే ।

**కురుక్షేత్ర ప్రయోగేచ మకరేఽపి దివాకరే ।**

**శతకల్పం మహేశాని స్నానాద్యత్ఫలమాప్నుయాత్ ।**

**తదాప్నోతి నరోత్రైవ ఏకాహస్నానమాత్రతః ॥**

ఓ మహేశాని! కురుక్షేత్రం, ప్రయాగలో సూర్యుడు మకర రాశి ప్రవేశసమయం, మకర సంక్రాంతి శు భవేళలో స్నానం చేయడం వలన శతకల్పాల పాటు ఏ ఫలం లభిస్తుందో, అదే ఫలం యిక్కడ ఒక్కరోజు స్నానం చేయడం వలన లభిస్తుంది.

**చూడామణే మహాయోగీ కురుక్షేత్రే చ తర్పణాత్ ।**

**యాం తృప్తి పితరో యాన్తి తాం యాతి సంగమే ప్రియే ॥**

చూడామణిలో, కురుక్షేత్రంలో తర్పణాలు చేయడం వలన మహాయోగులు ఏ తృప్తిపొందుతారో, ఆ తృప్తిని సంగమంలో పితరులు పొందుతారు.

**అమరావతి పంచనద్యాః సంగమే పురపూజితే ।**

**నారీ వా పురుషోవాపి దుఃకుర్యాచ్ఛ్రాద్ధముత్తమం ।**

**పితరస్తస్య తృప్యంతి శతకల్పం నసంశయః ॥**

ఓ సురపూజితే! అమరావతి పంచనది సంగమంలో ఏ స్త్రీ / పురుషుడు ఉత్తమ శ్రాద్ధం నిర్వహిస్తారో, వారి పితరులు శతకల్పాల వరకు తృప్తి పొందుతారు. యిందులో ఏమీ సంశయం లేదు.

**గాం హిరణ్యం సువాసాంసి క్షేమం రౌప్యమహేశ్వరి ।**

**ముక్తాఫలం మణింవాపి యాతి శైవం పదం పుమాన్ ॥**

ఓ ఈశ్వరీ! ఆవు, స్వర్ణం, సుందర పట్టువస్త్రాలు, సుందర వస్త్రాలు, వెండి, ముక్తాఫలం, మణులు ఇచ్చి కూడా ప్రాణి కోటి శైవపదాన్ని పొందవచ్చు.

**పీఠవానమమరేశ్వరస్య సుందరి ।**

**దత్వా ముక్తి మవాప్నోతి సత్యం వరాననే ॥**

ఓ సుందరీ! అమరేశునకు పీఠదానమిచ్చి ముక్తిని పొందవచ్చు.

**శ్రీదేవ్యువాచ - శ్రీదేవి చెప్పారు**

**కిం విధం పీఠదానస్య శివార్థం భగవస్త్వయా ।**
**కథితం తన్మహేశాన వద మే హితకామ్యయా ॥**

ఓ భగవాన్! శివుని కొరకు పీఠదానం సంబంధించి విధివిధానమెట్టిది! ఓ మహేశాన! ఆ హితకామన (శుభ సంకల్పం) గురించి నాకు వివరించండి.

**శ్రీ భైరవ్యువాచ - శ్రీ భైరవులు చెప్పారు**

**పల పంచక మాదాయ యవపిష్టస్య సుందరి ।**
**సుచతుర్భద్రకం కృత్వా లేపయిత్వాతు కుంకుమైః ॥**

**కర్పూర చందనైర్వాపి మృగజైశ్చ మహేశ్వరి ।**
**చతుష్కోణేషు సంస్థాప్య సువర్ణానాం చతుష్టయమ్ ॥**
**మధ్యే సముక్తం స్వర్ణం చ స్థాపయిత్వా సురోత్తమే ॥।**

**అథవా రాప్య ముద్రాణాం పంచకం మనుజేశ్వరి ।**
**నిష్కానాంచాపి దేవేశి స్థాపయిత్వా సురేశ్వరి ॥**

**అర్చయిత్వా గంధపుష్పై బ్రహ్మణాయ సమర్పయేత్ ॥**

ఓ సుందరీ! పంచపల్లవుల పీఠంపై చతుర్భుజాలు తయారుచేసి, కేసర కర్పూరం, చందనం మరియు కస్తూరి లేపనంతో ఓ మహేశ్వరీ! సుర్వణ చతుష్టయాన్ని 4 కోణాల్లో స్థాపించి ఓ సురోత్తమా! మధ్య భాగంలో ముక్త సహితంగా సువర్ణాన్ని ఉంచి, ఓ మనుజేశ్వరీ! సురేశ్వరీ! దేవేశీ! లేదా 5 వెండి ముద్రలు ఉంచి గంధ పుష్పాదులతో అర్చన చేసి బ్రాహ్మణులకు యివ్వాలి.

**ఆధార శక్త్యాదిభిమంత్రైః పూజయిత్వా సువాసయేత్ ।**
**వస్త్రైః శ్వేతపటై దివ్యైస్తయా యజ్ఞోపవీతకైః ।**
**దక్షినాభి భక్తి పూర్వ మంతమేనం సముచ్చరేత్ ॥**

ఆధార శక్తి మొదలైన మంత్రాలద్వారా పూజచేసి, సుగంధం సమర్పించి, తెల్లని వస్త్రాలు మరియు దివ్య యజ్ఞోపవీతాలు మరియు భక్తి పూర్వక దక్షిణలతో ఈ మంత్రాన్ని ఉచ్చరించాలి.

**యత్రా సాఫల్య హేతోశ్చ అమరేశస్య ఆజ్ఞయా ।**
**పీఠం మయార్చితం దివ్యం సువాసోభిరలంకృతమ్ ॥**

**మృత్యుంజయ మహాదేవ భియా సంసార సాగరాత్ ।**
**అర్పితం త్వత్స్వరూపాయ బ్రాహ్మణాయ మమాత్మనే ॥**

అమరనాథ యాత్ర సఫలమయ్యేందుకు, అమరేశుని ఆజ్ఞతో సుందర వస్త్రాలతో, అలంకరింపబడిన ఈ దివ్య పీఠాన్ని నేను పూజ చేశాను. ఓ మృత్యుంజయా! మహాదేవా! సంసార రూపమైన సాగరాన్ని భయపడకుండా దాటే శక్తిని ప్రసాదిస్తావని ఆకాంక్షతో నీరూపంలోనే ఉండే బ్రాహ్మణునికి దీన్ని సమర్పిస్తున్నాను.

**ఇదం గృహాణ విప్రేశ .... శాసనాత్**

**పీఠం హ్యమరనాథస్య**

ఓ విప్రోత్తమా! అమరేశ్వర మహాదేవుని ఆజ్ఞతో మహా పాపాలు నష్టంచేసే అమరేశుని ఈ పీఠాన్ని మీరు గ్రహించండి.

**యన్మయా దుష్కృతం కించి త్కృతం గుర్వ్యణ్యథాఽపి ।**
**భ్రూణహత్యాదికం పాపం బ్రహ్మహత్యాదిక తథా ।**
**గురుహత్యాదికం పాపం మాతృహత్యాదికం చ యత్ ।**
**సువర్ణస్తేయాదాకిం పాపం సురాపాన మపీశ్వరి ।**
**గోహత్యా నృత భాషిత్వ క్రోధం లోభమధాపివా ।**
**పరదారాభిగామిత్య పరీవావం పరస్యవా ।**
**భర్తృహత్యాగాదన్య మృత్యు కృత చేశ్యయా సురేశ్వరి ।**
**లఘు సూక్ష్మం బృహద్వాపి యత్కృతం పాపముత్తమమ్ ।**
**తత్సర్వం నాశయాయాతు పీఠదానాన్మహేశ్వరి ।**
**ఇతి మంత్రేణ దేవేశి పీఠం విప్రాయ చార్పయత్ ॥**

ఓ సురేశ్వరీ! పెద్ద వారయినా, చిన్న వారయినా ఎవరయితే భ్రూణ హత్య, బ్రహ్మహత్య, గురుహత్య, మాతృహత్య, స్వర్ణం దొంగతనం, సురాపానం, గోహత్య, మిద్యావాదం, అనృత భాషణం, క్రోధం, లోభం, పరనింద, పరదారాపహరణం, పతిత్యాగం (వదలివేయుట) మొదలైన పాపాలన్నీ ఎవరైతే చేస్తారో, అదే విధంగా లఘు, సూక్ష్మ, బృహద్ మరియు ఉత్తమ పాపాలు కూడా ఎవరైతే చేస్తారో మహేశ్వరీ! అవన్నీ పీఠదానంతో నష్టమైపోతాయి. ఓ దేవీ! ఈ మంత్రం పఠిస్తూ బ్రాహ్మణులకు పీఠదానం చేయాలి.

**తథా మయా ప్రోక్తమిమం తత్వానఘేదానంచ పీఠస్య పరంరహస్యమ్ ।**
**దదస్వ దేవేశి పరం కిమన్యైర్దానః కలౌ స్వల్పఫలప్రదైశ్చ ॥**

ఓ అనఘే! నీకు నేను పీఠదానం యొక్క సహస్యం తెలియజేశాను. కలియుగంలో అల్ప దానాలు చేసినా ఏం లాభం!

**ఇదం రహస్యం పరమం నాస్యేయం యస్య కస్యచిత్ ।**
**గోపనీయం విశేషేణ కలే సిద్ధిప్రదంనృణామ్ ॥**

ఈ పరమ రహస్యం ఎవరు పడితే వారికి తెలియజేయరాదు. ఇది అత్యంత రహస్యమైనది. అందరికీ చెప్పరాదు. కలియుగంలో జనులకు ఇది సిద్ధిస్తుంది.

**లక్ష్మ్యాకృతమిదం దానం పార్వత్యా చ మహేశ్వరి ।**
**సాయుజ్యమపి తత్స్థానే ప్రాప్నుత పరమేశ్వరి ॥**

ఓ మహేశ్వరీ! లక్ష్మీ మరియు పార్వతి ద్వారా ఈ దానం చేయబడింది. దీనికి ప్రతిఫలంగా వారు సాయుజ్యం కూడా పొందుతారు.

**తతా యాయాన్మహాగ్రామే మామలాఖ్యే మహేశ్వరి ।**
**పశుపహారై పుష్పంశ్చ పూజనీయః ప్రయత్నతః ॥**

ఓ మహేశ్వరీ! 'మామలం' అనే గ్రామానికి వెళ్లండి, పశువులకు దాణా, పూవులతో ప్రయత్నపూర్వకంగా పూజచేయాలి.

**ప్రాసాద్య గణపం తత్ర నానావల్యుపహారకః ।**
**శ్రాయాన్న బదలే గంగా యష్టిం తత్రార్పయేద్ బుధః ॥**

అక్కడ అనేక ప్రకారాలైన బలులు, ఉపహారాలు ద్వారా గణపతిని ప్రసన్నం చేసుకొని, నవదళం వద్ద గంగా ప్రాంతానికి వెళ్లి, అక్కడ విద్వాంసులకు 'యష్టి' అర్పణ చేయాలి.

**యష్టే హ్యాధార భూతస్య సాక్షిభూతాసి వైయతః ।**
**మత్కర్మణాశ్చ తీర్థస్య యాత్రాం మమనివేదయ ॥**

ఓ యష్టే! ఆధార భూతానికి నీవు సాక్షివి కాబట్టి, నా ఆజ్ఞ ప్రకారం తీర్థయాత్రను నాకు నివేదించు.

**యష్టే సృష్టి స్వరూపాసి స్థితి ప్రళయకారిణీ ।**
**యష్టే విష్ణుప్రియాసి త్వం శివశక్తి స్వరూపిణీ ॥**

ఓ యష్టే! స్థితి మరియు ప్రళయం సంభవించేందుకు కారకురాలైన నీవు సృష్టి స్వరూపానివి. శివశక్తి స్వరూపానివి అయిన నీవు విష్ణుప్రియవు కూడా.

**తస్మాన్మేపాపసంఘాంశ్చ హిత్వాయాహిస్వకం పదమ్ ॥**

అందువల్లనే పాప సమూహాన్ని నష్టపరచి, నువ్వు నీ లోకానికి వెళ్లుము.

**గంగే ప్రియాహి దేవస్వ శిరసి ధూర్జటే ప్రియా ।**
**పురతో దేవదేవస్య యాత్రాం మహ్యంనివేదయ ॥**

ఓ మాయా! నువ్వు మహాదేవునకు ప్రియమైన దానవు. ధూర్జటికి ప్రియమైనదానవు. దేవాధిదేవుడైన మహాదేవుని ముందు నా యాత్ర విషయంగా విన్నవించు.

**ఇతి మంత్రేణ దేవిశియష్టిం .....**
**స్నాత్వా...... గ్రహమ్ ॥**

ఓ దేవీ! ఈ మంత్రం వలన అనంత ఫలం లభిస్తుంది.

**ఏవకృత్వాతూదేవేశి నారీ యా పురుషోఽపివా**
**వేదపారాయణం పుణ్యం ప్రాప్నోత్యేవ నసంశయః ॥**

ఓ దేవీ! యిలా చేయడం వలన స్త్రీ / పురుషుడు ఎవరైనా పుణ్యలోకాలు పొందుతారనడంలో ఎటువంటి సందేహం లేదు.

**యాత్రామేవంవిధం కృత్వా పుణ్య మామరనాథగామ్ ।**
**ముక్తిమేవ సమాప్నోతి వినా చేన్ద్రియ నిగ్రహైః ॥**

ఈ విధంగా పుణ్యప్రదమైన అమరనాథ యాత్ర చేయడం వలన, ఇంద్రియ నిగ్రహం లేకపోయినా మనుష్యులు ముక్తి పొందుతారు.

**ఇహలోకే సుఖీ భూత్వా అంతే సాయుజ్యమాప్నుయాత్ ॥**

ఈ లోకంలో సుఖసంతోషాలు పొంది, అంత్యకాలంలో సాయుజ్యం పొందుతారు.

**ఇతి గుహ్యం మయాఖ్యాతం ఫలమమరనాథగామ్ ।**
**యచ్ఛ్రుత్వా ముచ్యతే జంతుర్మహాపాతక కోటిభిః ॥**

నేను గుహ్యమైన అమరనాథ యాత్ర పలాన్ని చెప్పాను. ఇది వినడం వలన, ప్రాణులు / మనుజులు కోటి పాపాలనుండి ముక్తి పొందతారు.

**ఇత్యేష పటలో గుహ్యో మహాపాప ప్రణాశకః ।**
**శ్రుతశ్చ పఠితశ్చాపి హిమమేధాదిగదః ॥**

ఈ గుహ్య పటలం (రహస్య వృతాంతం) మహా పాపాలు నాశనం చేస్తుంది. ఇది వినడం వలన, చదవడం వలన మహాపాపాలు, పాతకాలు నాశనం అయిపోతాయి. ఇది చదవడం లేదా వినడం వలన అశ్వమేధాది యజ్ఞాలు చేసిన ఫలం లభిస్తుంది.

**ఇతి శ్రీ భృంగి సహితాయా శ్రీ భైరవభైరవీ సంవాదే దక్షిణ పార్శ్వోపతీర్ధ సంగ్రహే**
**శ్రీ అమరనాథ ఫల వర్ణనం నామ పటలః పమాప్తః**

**-x-x-x-x-**